సాక్షి 24|7


తూర్పుగోదావరి

బుధవారం
30-8-2017




పోలింగ్ పరుగిలా...

| | |
|---|---|
| 8 గంటలకు | 07 % |
| 10 గంటలకు | 18.55 % |
| 12 గంటలకు | 34.95 % |
| 02 గంటలకు | 48.48 % |
| 05 గంటలకు | 64.78 % |



కాకినాడ 10వ డివిజన్ దుమ్ములపేటలో బారులు తీరిన ఓటర్లు

# 64.78%

- మొత్తం 2,29,373 మంది ఓటర్లలో పోలైన ఓట్లు 1,48,598
- 2005లో జరిగిన తొలి కార్పొరేషన్ ఎన్నికల్లో 58.03 శాతం
- తాజా కార్పొరేషన్ ఎన్నికల్లో 6 శాతం అధికంగా నమోదు
- 48 వార్డుల్లోని 196 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్

కాకినాడ నగర పాలనాపగ్గాలను ఎవరికి అప్పగించాలన్న దానిపై సిటీ ఓటర్ల అభిమతం ఈవీఎంలలోకి చేరిపోయింది. కడలి తీర నగరానికి ఏడేళ్ల జాప్యం తర్వాత జరిగిన ఎన్నికల పోలింగ్ మంగళవారం చెదురుమదురు సంఘటనల నడుమ జరిగింది. రెండు మినహా 48 డివిజన్ల ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. ఉదయం అంతంత మాత్రంగా ఉన్న పోలింగ్ 10 గంటల తర్వాత ఊపందుకుంది. మొత్తం 64.78 శాతం ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు. కార్పొరేషన్‌కు 2005లో జరిగిన తొలి ఎన్నికల్లో 58.03 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది.


– వివరాలు మెయిన్‌లో




14వ డివిజన్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిపై సిటీ ఎమ్మెల్యే కొండబాబు, అన్న సత్తిబాబుల దౌర్జన్యం

- కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో బరి తెగించిన టీడీపీ
- కట్టలు తెగిన నోట్లు, యథేచ్ఛగా పంపిణీ
- అంతు చూస్తానంటూ ప్రత్యర్థులపై ఎమ్మెల్యే కొండబాబు దాదాగిరీ
- నిబంధనల బేఖాతరు.. పలుచోట్ల బూత్‌ల లోకి ప్రవేశం
- ప్రతిఘటించిన వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి

# ఆద్యంతం.. పచ్చందారీతనమే..

కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ చివరి వరకు అధికార పార్టీ యథేచ్ఛగా డబ్బు పంపిణీ చేసింది. అధికార దుర్వినియోగం పెద్ద ఎత్తున జరిగింది. టీడీపీ నేతలు దాదాగిరీ ప్రదర్శించారు. ప్రత్యర్థులను బెదిరించారు. 'నీ సంగతి చూస్తానంటూ' ఒకరు, 'డబ్బు పంపిణీని అడ్డుకుంటారా' అని మరికొందరు, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ బూత్‌లో ప్రచారమేంటని అడిగినందుకు మరికొందరు రౌడీయిజానికి దిగారు. టీడీపీకి చెందిన సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు (కొండబాబు) తన సహజ శైలిలో వైఎస్సార్ సీపీ అభ్యర్థిపై అంతెత్తున లేచారు. మొత్తానికి టీడీపీ నేతల దౌర్జన్యాల మధ్య కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఎక్కడికక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. అధికార పార్టీ ఆగడాలను పోలీసులు అడ్డుకోలేకపోయారు.

సాక్షి ప్రతినిధి, కాకినాడ :

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆద్యంతం 'పచ్చ'ందారీతనమే పెత్తనం చెలాయించింది. పోలింగ్ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు చెలరేగి పోయారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి పోలింగ్ బూత్ లోకి వెళ్లి ప్రచారం చేయడమే కాక అడ్డొచ్చిన ప్రతిపక్ష నాయకులపై దాదాగిరీ ప్రదర్శిం చారు. 'నాలుగైతే నీ సంగతి చూస్తా'నంటూ 14వ డివిజన్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి అంకాడి సత్తిబాబును హెచ్చరించారు. ఇక్కడొకచోటే కాదు ఆయన వెళ్లిన ప్రతి చోటా వివాదమే. 32, 33 డివిజన్‌ల్లో సిటీ ఎమ్మెల్యే కొండబాబు దూకుడుతో


- మిగతా 2లో

# ఆద్యంతం.. 'పచ్చ'ందారీతనమే..

▶ మొదటి పేజీ తరువాయి

మంగళవారం సాయంత్రం రామకృష్ణారావుపేటలో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. తొలుత 33వ డివిజన్‌లో టీడీపి అభ్యర్థి వర్గీయులు, వైఎస్సార్ సీపీ అభ్యర్థుల మధ్య పోలింగ్ బూత్ ఏజెంట్ల విషయంపై వివాదం జరగ్గా ఎమ్మెల్యే కొండబాబు అక్కడకు చేరుకుని వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై బెదిరించే ధోరణిలో మాట్లాడారు.

**వనమాడి వెర్సెస్ ద్వారంపూడి**

ఎమ్మెల్యే కొండబాబుకు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి దీటుగా బదులిచ్చారు. ఆయన ఇరువర్గీయులను సముదాయిస్తుండగా ఎమ్మెల్యే కొండబాబు 33వ పోలింగ్ బూత్‌లోకి వెళ్ళారు. దీంతో ద్వారంపూడి బూత్‌లోకి వెళ్ళేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు కుదరదంటూ అడ్డుకున్నారు. ఎమ్మెల్యే కోడ్ ఉల్లంఘించి లోపలకి వెళ్లొచ్చా అంటూ ఆగ్రహం వ్యక్తం చేయగా పోలీసులు ఎమ్మెల్యేను వెనక్కి రప్పించారు. దీంతో వెనుదిరిగిన ఆయన అక్కసుతో 32వ డివిజన్‌లోని పోలింగ్ బూత్‌కు వెళ్ళారు. ఇక్కడ బూత్ లోపలి నుంచి బయటకు వస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్త సైదులును ఎమ్మెల్యే కొండబాబు పోలీసుల సమక్షంలోనే కొట్టడంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ద్వారంపూడి మళ్ళీ అక్కడకు వచ్చేలోగానే ఎమ్మెల్యే కొండబాబు జారుకున్నారు. దీంతో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు దిగడంతో డీఐజీ రామకృష్ణ, ఎస్పీ విశాల్ గున్ని, డీఎస్పీలు సముదాయించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ద్వారంపూడి విలేకరులతో మాట్లాడుతూ కోడ్ ఉల్లంఘించి ఎమ్మెల్యే చేసిన ఘాతుకంపై పోలీస్ ఉన్నతాధికారులకు, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

**పోలీసులను నిలదీసిన ద్వారంపూడి**

కార్పోరేషన్ పరిధిలోని 34వ వార్డు పోలింగ్ కేంద్రంలోకి ఎమ్మెల్యే కొండబాబు ప్రవేశించి ఓటర్లను ప్రలోభ పెట్టటంపై వైఎస్సార్‌సీపీ ఆందోళన వ్యక్తం చేసింది. ఎమ్మెల్యే సుమారు పావుగంట సేపు పోలింగ్ కేంద్రంలోనే ఉండడంపై వైఎస్సార్ సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వార్డు నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పసుపులేటి వెంకటలక్ష్మి ఈ విషయాన్ని పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడికి సమాచారం ఇవ్వడంతో ఆయన అక్కడకు వచ్చి పోలీసుల వైఖరిని తప్పుబట్టారు. ఎమ్మెల్యే పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించేందుకు ఏం అర్హత ఉందని ప్రశ్నించారు. అధికార పార్టీకి పోలీసులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఇప్పటికే ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే పోలింగ్ కేంద్రంలోకి వెళ్లడం నిబంధనలకు విరుద్ధమని చెప్పినట్లు తెలిపారు.

**'ఓటేయకుంటే పింఛన్లకు చేటు..'**

37వ డివిజన్ ఫ్రేజర్‌పేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వృద్ధులు, వికలాంగులను తమ పార్టీకి ఓట్లు వేయాలని లేని పక్షంలో మిమ్మల్ని గుర్తుపెట్టుకుని పింఛన్లతో పాటు ప్రభుత్వ పథకాలు ఏమీ రాకుండా చేస్తామంటూ టీడీపీ నాయకులు హెచ్చరించారు. ఒకానొక సమయంలో తెలుగుతమ్ముళ్లు మంద బలాన్ని ఉపయోగించి పోలింగ్ కేంద్రం బయట ఘర్షణ వాతావరణాన్ని సృష్టించారు. పోలింగ్ బూత్‌లను అడిషనల్ ఎస్పీ దామోదర్, సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాలు సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. వృద్ధులు, వికలాంగులకు ఏర్పాటు చేసిన వాహనాలను టీడీపీ, బీజేపీ నేతలు పోలింగ్ బూత్ వరకూ తీసుకురావడంతో వైఎస్సార్‌సీపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. వారు యథేచ్ఛగా లోనికి ప్రవేశించగా వారిపై పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన నామమాత్రంగా బెదిరించారు తప్ప వారిని ఏమీ అనలేక పోయేవారు. అధికారంలో ఉన్నాం ఏమైనా చెయ్యగలమంటూ టీడీపీ నాయకులు అసభ్యపదజాలంతో వైఎస్సార్ సీపీ వారిని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. వారు ఎంత రెచ్చగొట్టినా పోలింగ్ ప్రశాంతంగా జరగాలంటూ వారితో పాటు పోలీసులను సముదాయించడంతో ప్రశాంత వాతావరణం ఏర్పడింది.

**లేనేలేని డోర్ నంబర్లో 40 ఓట్లు**

43 డివిజన్‌లోని బాలయోగి వీధిలో 64–16–40 డోర్ నెంబర్‌లో 40 ఓట్లు ఉన్నాయి. వాస్తవానికి అక్కడ ఆ డోర్ నెంబర్ లేనే లేదు. అధికారి పార్టీ అభ్యర్థి పక్కా ప్రణాళిక ప్రకారం ఆ డివిజన్‌లో స్థానికేతరులకు ఓట్లు నమోదు చేయించారు. ఎన్నికలు నిర్వహించే ముందు కార్పొరేషన్ అధికారులు ఓటరు లిస్ట్ అభ్యంతరాలు తీసుకొనే సమయంలో ఈ డోర్ నెంబర్‌లో ఓట్లు లేవు. ఎన్నికలకు సిద్ధమైన తర్వాత అభ్యర్థులకు ఇచ్చిన ఓటర్ల జాబితాకు అదనంగా 40 ఓట్లతో వేరే పేజీ జత చేశారు. ఈ విషయాన్ని అక్కడ పోటీ చేసిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కోకా వెంకటగిరి, స్వతంత్ర అభ్యర్థి నమ్మి సత్యవాణి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. స్థానికేతరులు ఓట్లు వేసేందుకు రావడంతో పోలింగ్ ఏజెంట్లు అభ్యంతరం చెప్పారు. వారిది ఈ ప్రాంతమే కాదని ఓట్లు వేయనిచ్చేది లేదని పట్టుపట్టారు. దీంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరుపార్టీలకు చెందిన వారు గుంపులుగా పోలింగ్ బూత్ వద్దకు చేరుకొనేందుకు వచ్చేందుకు ప్రయత్నించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రాజేష్ ఎస్పీ విశాల్‌గున్నికి పరిస్థితిని ఫోన్‌లో వివరించడంతో వెంటనే మొబైల్‌పార్టీ పోలీసులను పంపారు. టీడీపీ అభ్యర్థి జేడీ పవన్ కుమార్ వారికి ఎందుకు ఓట్లు ఇవ్వరని పోలింగ్ సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. ఎన్నికల జోనల్ అధికారి నారాయణమూర్తి పోలింగ్ కేంద్రానికి వచ్చి, ఇరువర్గాల వాదనలు విన్నారు. వారికి ఓట్లు ఉండి, గుర్తింపు కార్డులు ఉంటే ఓటు వేయవద్దనే అధికారం తమకు లేదన్నారు. దీంతో వారు యథేచ్ఛగా ఓట్లు వేసుకున్నారు. 4వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి తోట నాగలక్ష్మి దొంగ ఓట్లు వేయిస్తున్నారంటూ వైఎస్సార్ సీపీ నేతలు ఆందోళన చేశారు.

**బూత్‌లో డబ్బుల పంపకంతో గలాటా**

21వ డివిజన్‌లో 12.30 గంటల సమయంలో ఓ వ్యక్తి పోలింగ్‌బూత్‌లో నిలబడి ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయడాన్ని వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పసిగట్టి గొడవ చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు అక్కడకు చేరుకుని ఇరువర్గాల వారిని చెదరకొట్టేందుకు లాఠీచార్జ్ చేశారు. అధికార పార్టీ పోలీసు వర్గాల ద్వారా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయించడంపై ఇతరపార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేయడంతో ఆ వ్యక్తి అక్కడనుంచి వెళ్లిపోయాడు. 4.30 గంటల సమయంలో టీడీపీ అభ్యర్థి భర్త పోలింగ్‌బూత్‌లోకి మోటార్‌సైకిల్‌పై రావడంతో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు అభ్యంతరం చెప్పడంతో పోలీసులు అక్కడ నుంచి పంపించి వేశారు.14వ డివిజన్‌లో ఏటిమొగ అమృతసదన్ పాఠశాలలో టీడీపీ అభ్యర్థి వనమాడి ఉమాశంకర్, కార్యకర్తలతో వచ్చి పోలింగ్‌బూత్ వద్ద ప్రచారం టీడీపీకి ఓటు వేయాలంటూ ఓటర్లను కోరుతుండడంతో వైఎస్సార్‌సీపీ నేతలు అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు జరిగాయి. పిఠాపురం ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ వర్మ వచ్చి టీడీపీకి ఓటు వేయాలంటూ ప్రచారం నిర్వహించారు. పోలీసులు కూడా అధికారపార్టీ నాయకులకు మద్దతు పలికారు. ఎస్పీ విశాల్ గున్ని, ఉత్తర కోస్తా ఐజీ విశ్వజిత్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

**పోలీసుల పక్షపాత వైఖరి..**

38వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి మాకినీడి శేషుకుమారికి సహకరిస్తున్న కానిస్టేబుల్‌ను వదిలిపెట్టి, వైఎస్సార్‌సీపీకి మద్దతుగా వ్యవహరిస్తున్నారంటూ ఒక ఎస్సైని ఆ పోలింగ్ కేంద్రం విధుల నుంచి తొలగించడం విశేషం. ఈ పోలింగ్ కేంద్రం వద్ద ఇరుపార్టీల నాయకులు వంద మీటర్లలోపులో ఉండరాదని ఎస్సై హెచ్చరించారు. ఈ చర్యలను జీర్ణించుకోలేని టీడీపీ నాయకులు ఎస్సై వైఎస్సార్ సీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ ఎస్పీ గున్నికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ విధుల్లో ఉన ఎస్సైని బయటికి పంపారు. అయితే పోలింగ్ ప్రారంభం నుంచి టీడీపీ నాయకులకు సహకరిస్తున్న ఒక కానిస్టేబుల్‌పై ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసు ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు దుయ్యబట్టారు. పోలీసులు సైతం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

**పార్టీ కండువాతో బీజేపీ నేత**

39వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థికి మద్దతుగా వచ్చిన ఆ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణరాజు మెడలో పార్టీ కండువాను వేసుకోవడం వివాదస్పదమైంది. మెడలో కండువాను తొలగించాలని ఇండిపెండెంట్ అభ్యర్థి అనుచరులు డిమాండ్ చేశారు. అయితే తాను 200 మీటర్ల దూరంలో ఉన్నానని తాను తీయాల్సిన పనిలేదని చెప్పడంతో వారు వాగ్వాదానికి దిగారు. ఇంతలో అక్కడకు మీడియా చేరుకోవడంతో ఆయన జారుకున్నారు.



ఓ పోలింగ్ బూత్ వద్ద ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు



వాగ్వివాదానికి దిగిన వైఎస్సార్‌సీపీ, టీడీపీ వర్గీయులను సముదాయిస్తున్న పోలీసులు



బాలాజీ చెరువు సెంటర్ వద్ద టీడీపీ శ్రేణుల వీరంగం



ఎమ్మెల్యే కొండబాబుపై ఏఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సత్తిబాబు

**పచ్చచొక్కాలతో ప్రచారం**

35వ డివిజన్ పోలింగ్ జరుగుతున్న కాకినాడ బాలాజీ చెరువు సెంటర్‌లో గల పీఆర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్ద పచ్చ చొక్కాలు వేసుకుని ఓటర్లను ప్రలోభ పెట్టారు. అది గమనించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వారి ప్రచారాన్ని అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ పట్టించుకోకపోవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి టీడీపీ నాయకులను వారించారు. ఇదిలా ఉండగా ఈ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీలో ఉన్న బలువూరి రామకృష్ణ నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ కేంద్రంలోనే ఉండి ఓటర్లను ప్రలోభపెట్టినప్పటికీ పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు.

**పోలీసుల తీరుతో ఓటర్ల బేజారు**

పోలింగ్ ప్రారంభంలో పోలీసులు అనుసరించిన తీరుతో ఓటర్లు బేజారెత్తారు. ముగ్గురు, నలుగురు కల్సి ఓటువేయడానికి వచ్చినా చెదరకొట్టే ప్రయత్నంచేశారు. టీడీపీ అభ్యర్థులు పోలింగ్ బూత్ వద్ద ఉన్నా పట్టించుకోని పోలీసులు, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను 100 మీటర్ల దూరంలో ఉండాలని చెప్పడం కనిపించింది. గంట గడిచేసరికి అధికార పార్టీ నాయకుల నుంచి ఫోన్లు రావడంతో వెనక్కి తగ్గారు.

**చివరి నిమిషంలో రిగ్గింగ్ యత్నం**

49వ డివిజన్‌లో టీడీపీకి చెందిన కొందరు చివరి నిమిషంలో రిగ్గింగ్‌కు పాల్పడేందుకు సిద్ధం కాగా, వైఎస్సార్ సీపీ, ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్దతుదారులు అడ్డుకున్నారు. దీంతో రిగ్గింగ్‌కు పాల్పడేందుకు వెళ్లారన్న ఆరోపణలు ఎదుర్కొన్న వారంతా వారు బయటకు వచ్చారు. అయితే అప్పటికే ఎన్నికల అధికారులు పోలింగ్ సమయం ముగిసిందని ప్రకటించారు. 16, 17, 18 డివిజన్లలో పోలింగ్‌బూత్‌ల వద్ద టీడీపీ, వైఎస్సార్ సీపీ అభ్యర్థులు నిలబడి ఓటర్లను ఓట్లు అభ్యర్థించే విషయమై ఘర్షణ వాతావరణం నెలకొంది.

## ఎలుగుబంటి దాడిలో గిరిజనుడికి తీవ్ర గాయాలు



ఎలుగుబంటి దాడిలో గాయపడి, వై.రామవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అప్పారావు

**వై.రామవరం (రంపచోడవరం) :** ఎలుగుబంటి జరిపిన దాడిలో మండలంలోని చీడిపాకలు గ్రామానికి చెందిన కోండ్ల అప్పారావు (40) తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామానికి దూరంగా ఉన్న పొలానికి అటవీ ప్రాంతం గుండా గత ఆదివారం ఆయన వెళ్తుండగా, వెనుక నుంచి ఎలుగుబంటి దాడి చేసింది. అతని కుటుంబ సభ్యులు ఆయనకు నాటువైద్యం చేయిస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న ఏఎన్ఎం శ్రీప్రియలక్ష్మి, సర్పంచ్ దాగేరి పొట్టమ్మలు చవిటిదిబ్బలు పీహెచ్‌సీ వైద్యాధికారికి జి.రాజ్‌కుమార్‌కు మంగళవారం ఉదయం సమాచారం అందించగా ఆయన అంబులెన్స్‌లో గ్రామానికి చేరుకుని క్షతగాత్రుడిని సీహెచ్‌సీకి తరలించారు. అక్కడ వైద్యాధికారి శిరీష, చవిటిదిబ్బలు పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్‌కుమార్ చికిత్స అందించారు. తలపై ఎలుగుబంటి చీల్చి తీవ్రగాయం చేయడంతో ఆయన తలపై 45 కుట్లు వేశారు. ప్రస్తుతం ఆయన వై.రామవరం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## పిల్లల పంది దాడిలో రైతుకు..



పంది దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాజు

**మాచవరం (రాయవరం) :** పశువులకు గడ్డి కోసేందుకు పొలం వెళ్తున్న రైతుపై పంది దాడి చేసిన ఘటన మండలంలోని మాచవరంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామంలోని శ్రీహరికాలనీకి చెందిన పసుపులేటి రాజు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో పశువులకు గడ్డి కోసుకుంటున్నాడు. ఆ సమయంలో ఇటీవలనే పిల్లలు పెట్టిన పంది రాజుపై దాడి చేసి కాలికి గాయం చేసింది. ఆ సమయంలో చేతిలో ఉన్న కొడవలితో పంది మూతిపై గాయం చేయడంతో అతనిని వదిలిపెట్టింది. స్థానికులు వెంటనే అతనిని స్థానిక పీహెచ్‌సీకి తరలించగా పీహెచ్‌సీ వైద్యాధికారిణి సంధ్యాదేవి చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు వెళ్లాల్సిందిగా ఆస్పత్రికి తరలించారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి కొల్లి వెంకట్రావును విలేకరులు వివరణ కోరగా పందుల నిర్మూలనకు నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## మద్యం తరలింపు కేసులో ముగ్గురి అరెస్టు



మద్యం తరలిస్తున్న వ్యక్తులతో ఎక్సైజ్ సిబ్బంది

**కాకినాడ రూరల్ :** కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా కాకినాడ (ఉత్తరం) ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్లు సీఐ పి.శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులతో పాటు 39 మద్యం సీసాలు, వీటిని తరలించేందుకు ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు కుమార్, శ్యామ్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## భార్య మరణానికి కారకుడైన భర్త అరెస్టు

**అమలాపురం టౌన్ :** అమలాపురం పట్టణ శివారు వై.జంక్షన్ వద్ద తన వసతి గృహంలో భార్య ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు కారణమైన భర్త అడ్డాల రమేష్‌ను పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ మంగళవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ నెల 23వ తేదీ రాత్రి రమేష్ భార్య దుర్గాదేవి (30) భర్త వేధింపులు, అనుమానంతో అవమానాలు తాళలేక ఒంటికై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా నిందితుడు రమేష్‌కు కోర్టు రిమాండు విధించడంతో స్థానిక సబ్ జైలుకు తరలించినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. డీఎస్పీ ఆగస్తి వెంకట లక్ష్మీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# ఈవ్ టీజింగ్ చేస్తే జైలుకే : షీ టీం



కోరుకొండలో మాట్లాడుతున్న షీ టీమ్ కమాండ్ కంట్రోల్ ఎస్ఐ నాగరత్నం. పాల్గొన్న ఏఎస్ఐ రషీదా, సిబ్బంది

**కోరుకొండ :**

విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, ఈవ్ టీ జింగ్ చేసినా జైలుకు వెళ్లడం ఖాయమని రాజమహేంద్రవరం అర్బన్ పోలీసు షీ టీమ్ కమాండ్ కంట్రోల్ ఎస్సై పి.నాగరత్నం, నార్త్ సెంట్రల్ జోన్ షీ టీమ్ లీడర్ ఏఎస్ఐ ఎం.రషీదా హెచ్చరించారు. మంగళవారం కోరుకొండలోని శ్రీరాజబాబు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అర్బన్ ఎస్పీ బి.రాజకుమారి పర్యవేక్షణలో షీ టీమ్ పనిచేస్తున్నదని తెలిపారు. మహిళలు, యువతుల భద్రతే షీ టీమ్ లక్ష్యం అన్నారు. గత ఏడాదిగా షి టీమ్ పనిచేస్తున్నదన్నారు. ఎక్కడ నే సమస్యలో ఉన్న ఫోన్ కాల్ చేస్తే చాలు తక్షణమే హాజరై రక్షణ కల్పిస్తామన్నారు. కళాశాలలు, హైస్కూల్స్, పలు ట్రెనింగ్ సెంటర్లలో యువతులకు షీ టీమ్‌పై అవగాహన కల్పించామన్నారు. మహిళలు, యువతుల పట్ల ప్రతి ఒక్కరూ మంచి భావం కలిగి ఉండాలని, కాదని వేధిస్తే షీ టీమ్ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఎవరికైనా సమస్య ఎదురైతే వెంటనే షీ టీమ్ కమాండ్ కంట్రోల్ నంబరు 9493206335, లేదా 100, 1090, 1091, అభయం హెల్ప్‌లైన్ 040-71011800, లేదా రాజమహేంద్రవరం ఎస్పీ 9440796502 నంబర్లకు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో షీ టీమ్ సిబ్బంది ఉన్నారు.

## పురుగు మందు తాగి వివాహిత ఆత్మహత్య



చంద్రకల్యాణి మృతదేహం

**జగ్గంపేట :** మండలంలోని జె.కొత్తూరు గ్రామానికి చెందిన వివాహిత పుర్రే చంద్ర కల్యాణి (22) పురుగు మందు తాగి సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం జె.కొత్తూరు గ్రామానికి చెందిన చంద్ర కల్యాణికి నాలుగు నెలల క్రితం అదే గ్రామానికి చెందిన వికలాంగుడైన సత్తిబాబుతో వివాహమైంది. పుట్టింటి వద్ద సోమవారం రాత్రి పురుగు మందు తాగడంతో జగ్గంపేటలో ప్రైవేట్ ఆస్పత్రికి భర్త, కుటుంబ సభ్యులు తరలించారు. ప్రైవేట్ వైద్యుడి సూచన మేరకు పెద్దాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడ వైద్యం పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందింది. చంద్రకల్యాణి తల్లిదండ్రులకు నలుగురు ఆడ సంతానం, ఒక మగ సంతానం. పేదరికం వల్ల వికలాంగుడికి పెళ్లి చేశారనే మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు భావిస్తున్నారు. అత్తింటి వేధింపులా? మనస్తాపంతో ఈ అఘాయిత్యానికి పాల్పడిందా అనేది తేలాల్సివుంది. కల్యాణి తల్లి చింతల జ్యోతిలక్ష్మి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని, తహశీల్దార్ శివమ్మ శవపంచనామా నిర్వహించారని ఎస్సై అలీఖాన్ తెలిపారు. మృతదేహానికి బుధవారం పోస్ట్‌మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి



రమేష్ మృతదేహం

**తుని రూరల్ :** తుని, పాయకరావుపేటల మధ్య తాండవ నదిపై ఉన్న రైల్వే బ్రిడ్జిపై రైలు ఢీకొని రమేష్ (35) అనే వ్యక్తి మృతి చెందినట్టు జీఆర్‌పీ ఎస్సై రోహిణీపతి తెలిపారు. పాత పేపర్లు, ప్లాస్టిక్ సీసాలు సేకరించి జీవనం సాగించే రమేష్ మంగళవారం సాయంత్రం బ్రిడ్జిపై నడుస్తుండగా షాలీమార్ ఎక్స్‌ప్రెస్ ఢీకొందన్నారు. దీంతో అక్కడిక్కడే మృతి చెందాడన్నారు. రమేష్ శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు.

### రైలు నుంచి జారిపడి మరొకరు..



గుర్తు తెలియని మృతదేహం

**కాకినాడ క్రైం :** నవాబుపాలెం–తాడేపల్లిగూడెం మధ్య గుర్తుతెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడి మృతి చెందినట్లు తాడేపల్లిగూడెం రైల్వే ఎస్సై బి.సూర్యం మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో విజయవాడ వైపు వెళ్లే రైలుబండి నుంచి జారి పడిపోవడంతో తీవ్ర గాయాలతో ఉండటాన్ని స్థానికులు గుర్తించి సమాచారం ఇవ్వగా మెరుగైన చికిత్స కోసం విజయవాడ జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ 28వ తేదీన మృతి చెందాడన్నారు. మృతుడు కాఫీ రంగు ఫ్యాంటు ధరించాడని, కుడిచేతి భుజంపై శివుని పచ్చబొట్టు ఉందన్నారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరచినట్టు తెలిపారు. ఇతని ఆచూకీ తెలిసిన వారు 9494398937 ఫోన్ చేయాల్సిందిగా కోరారు.

## మళ్లీ పోలీసు వలయాల్లో కాపు నేతల ఇళ్లు

**నేతల వెంట షాడో పార్టీలు**



టీబీకే జేఏసీ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ ఇంట్లో బందోబస్తులో ఉన్న పోలీసులు

**అమలాపురం టౌన్ :** కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పోలీసు వలయాలను ఛేదించుకుని పాదయాత్ర మొదలు పెట్టడం... పోలీసులు అరెస్ట్ చేయడం... రెండు రోజులు ఉద్యమానికి విరామం ఇచ్చిన పరిణామాల క్రమంలో కాపు ఉద్యమ నేతల కదలికలపై మళ్లీ పోలీసు నిఘా మొదలైంది. అమలాపురంలో కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి, కోనసీమ టీబీకే జేఏసీ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ ఇళ్ల వద్ద పోలీసు బలగాలను కాపలాగా ఉంచారు. ఆ కాపు నేతల ఇళ్లను పోలీసు వలయంలో ఉంచినప్పటికీ నేతలను గృహ నిర్బంధంలో ఉంచి షాడో పార్టీలను బందోబస్తుగా ఉంచారు. వారు కాపు ఉద్యమాల పరంగా ఏమి మాట్లాడుకున్నా, ఎక్కడికైనా వెళ్లి నాయకులు, కార్యకర్తలతో చర్చించినా పోలీసు ఉన్నతాధికారులకు వెంటనే సమాచారం అందిచేలా షాడో పార్టీలను నియమించారు. దీంతో కాపు నేతలు రెండు రోజుల విరామంలో భాగంగా ఎలాంటి చర్చలు, సమాలోచనలకు తావు లేకుండా సాధారణంగానే ఉన్నారు.

## హార్బర్‌ను సందర్శించిన కమిషనర్

**పల్లిపాలెం (సఖినేటిపల్లి) :** గ్రామంలో నిర్మితమవుతున్న ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను మంగళవారం ఫిషరీస్ కమిషనర్ రాంశంకర్‌నాయక్ పరిశీలించారు. హార్బర్‌లో ప్లాట్‌ఫాం, బోట్ల ల్యాండింగ్‌కు డ్రెడ్జింగ్ పనులు జరుగు తున్నట్టు సైటులో కాంట్రాక్టర్, కమిషనర్ నాయక్ దృష్టికి తీసుకువెళ్లారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తిచేసి, వినియోగం తేవాలని కమిషనర్, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కాగా ఆక్వారంగం అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ఆయన చెప్పారు. వెంట ఫిషరీస్ డీడీ జయరావు, సర్పంచ్ చొప్పల చిట్టిబాబు,స్థానికఫిషరీస్ అధికారులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి రూ.42,949 విరాళాలు

**అంతర్వేది (సఖినేటిపల్లి) :** గ్రామంలో కొలువై ఉన్న లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో మంగళవారం నిత్యాన్నదానానికి భక్తులు రూ.42,949 విరాళాలు అందజేసినట్టు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎం లక్ష్మీనారాయణ అన్నారు. 461 మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారని, స్వామివారి దర్శనం టికెట్ల విక్రయం ద్వారా రూ.11,595 ఆదాయం సమకూరిందన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**వైఎస్సార్ సీపీ నేత కొప్పన**



మల్లాంలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ నేత కొప్పన

**పిఠాపురం రూరల్ :** క్రీడల వల్ల మానసిక ఉల్లాసం ఉంటుందని వైఎస్సార్ సీపీ నేత, మల్లాం సర్పంచ్ కొప్పన శివనాథ్ అన్నారు. మల్లాం వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన మంగళవారం ప్రారంభించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో 33 జట్లు పాల్గొంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో గణేష్ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భవిష్యం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

**వృషభం:** పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



**మిథునం:** కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

**కర్కాటకం:** ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

**సింహం:** పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

**కన్య:** అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

**తుల:** కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

**ధనుస్సు:** ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

**మకరం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

**కుంభం:** చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

**మీనం:** రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

## మిలియన్ మార్చ్‌కు తరలిరావాలి

**అమలాపురం రూరల్ :** సీపీఎస్ రద్దు కోరుతూ వచ్చే నెల 1 తేదీన విజయవాడలో జరిగే మిలియన్‌మార్చ్‌ను ఉద్యోగులు విజయవంతం చేయాలని అమలాపురం తాలూకా ఏపీఎన్‌జీఓల సంఘం అధ్యక్షుడు కేశవదాసు రాంబాబు పిలుపునిచ్చారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మిలియన్ మార్చి పోస్టర్‌ను ఉద్యోగ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సంఘం ఉపాధ్యక్షుడు వీఎస్ దివాకర్ మాట్లాడుతూ కోనసీమ నుంచి ఉద్యోగులు మిలియన్ మార్చ్‌కు హాజరుకావాలన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి పరమట విజయకుమార్, అసోసియేట్ అధ్యక్షుడు డి.సూర్యనారాయణ, సంయుక్త కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు కేవీ రమణ. మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు జి.ముక్తేశ్వరరావు, ఎన్.జయరాజు పాల్గొన్నారు.



మిలియన్ మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర రెవెన్యూ సంఘం ఉపాధ్యక్షుడు దివాకర్ తదితరులు

## స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా బాపిరాజుకు పదోన్నతి



**అమలాపురం టౌన్ :** అమలాపురం మున్సిపల్ కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజుకు స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా పదోన్నతి లభించింది. ఇంత వరకూ గ్రేడ్–1 మున్సిపల్ కమిషనర్‌గా ఉన్నారు. రాష్ట్రంలో ఆరుగురు మున్సిపల్ కమిషనర్లకు ప్రభుత్వం స్పెషల్ గ్రేడ్ కమిషనర్లుగా పదోన్నతి కల్పించింది. ఆ ఆరుగురిలో బాపిరాజు ఒకరు. గ్రేడ్–1 మున్సిపాలిటీగా ఉన్న అమలాపురానికి ప్రస్తుతం ఆయన కమిషనర్‌గా పనిచేస్తున్నప్పటికీ పదోన్నతి కల్పించినా అక్కడే కమిషనర్‌గా పనిచేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతితో తర్వాత బదిలీ అయినప్పుడు రెండు లక్షలు అంతకు మించి జనాభా ఉన్న మున్సిపాలిటీలకు బాపిరాజు కమిషనర్‌గా పని చేయాల్సి ఉంటుంది. బాపిరాజును చైర్మన్ చిక్కాల గణేష్, కౌన్సిల్ ప్రతిపక్ష నేత చెల్లుబోయిన శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## రేపు కాపు ఉద్యమ నేత సూర్యచంద్రరావు వర్ధంతి

**అమలాపురం టౌన్ :** రాష్ట్ర కాపు రిజర్వేషన్ పోరాట సమితి మాజీ కన్వీనర్ దివంగత నల్లా సూర్యచంద్రరావు ఐదో వర్ధంతి గురువారం నిర్వహిస్తున్నట్లు ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక బైపాస్ రోడ్డులో గల సూర్య చంద్రరావు ఘాట్ వద్ద గురువారం ఉదయం పది గంటలకు వర్ధంతి సభ జరుగుతుందని, ఆ రోజు కాపు నాయకులు, కార్యకర్తలు సూర్యచంద్రరావు అభిమానులు తరలిరావాలని విష్ణుమూర్తి పిలుపునిచ్చారు.

## నేడు జగ్గంపేటలో సబ్ జూనియర్ జూడో జిల్లా జట్టు ఎంపిక

**జగ్గంపేట :** జిల్లా సబ్ జూనియర్ జూడో జట్టు ఎంపికను జగ్గంపేటలో బుధవారం చేపట్టనున్నట్టు జూడో జిల్లా సెక్రటరీ తాండ్రోతు వీరవెంకట రమణ తెలిపారు. స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో జరిగే ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు స్కూల్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు తీసుకురావాలని 2003 నుంచి 2007 మధ్య చదువుకున్న వారిని ఎంపిక చేస్తామని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు హాజరవ్వాలని, ఎంపికైన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామన్నారు.

## ఉచిత శిక్షణ, ఉపాధికి దరఖాస్తుల ఆహ్వానం

**ఉప్పలగుప్తం :** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఇస్తున్న ఉచిత శిక్షణ ఉపాధి అవకాశాలకు దరఖాస్తు చేసుకోవాలని వెలుగు కోఆర్డినేటర్ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మల్లిబాబు ఉత్తర్వుల మేరకు 19 నుంచి 28 సంవత్సరాల యువతీ యువకులకు సీడాఫ్ రిటైల్ ట్రైనింగ్ ఇస్తున్నారని, ఇందులో ఇంగ్లీషు, కంప్యూటర్ నాలెడ్జ్‌తో పాటు రిటైల్‌లో శిక్షణ ఇస్తారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్, రేషన్ కార్డులతో రెండు ఫొటోలు, కుల ధ్రువీకరణ, డ్వాక్రా సంఘం పేరుతో దరఖాస్తు చేసుకోవాలని మండల కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు. రాజమండ్రి ధవళేశ్వరం క్వాయర్ బోర్డు సెంటర్‌లో రత్నకుమార్‌ను సెల్ నెంబరు 9704749704 ద్వారా కానీ, లేదా సామర్లకోట టీటీడీసీ నందు ప్రసాద్‌ను సెల్ నెంబరు 9491861781 ద్వారా కానీ, లేదా అమలాపురం బాలయోగి ఘాట్‌లోని టీటీడీసీ నందు సుజాత సెల్ నెంబరు 8897609221లో సంప్రదించి పూర్తి వివరాలు పొందవచ్చునని సత్యనారాయణ అన్నారు.

## అంబాజీపేట కొబ్బరి మార్కెట్



| కొబ్బరి రకం | ధర (రూ.లలో) |
|---|---|
| కొత్త కొబ్బరి (క్వింటాల్) | 9,000 – 9,400 |
| కొత్త కొబ్బరి (రెండో రకం) | 8,000 |
| **కురిడీ కొబ్బరి (పాతవి)** | |
| గండేరా (వెయ్యి) | 10,000 |
| గటగట (వెయ్యి) | 6,000 |
| **కురిడీ కొబ్బరి (కొత్తవి)** | |
| గండేరా (వెయ్యి) | 9,000 |
| గటగట (వెయ్యి) | 5,500 |
| **నీటికాయ** | |
| పాత (ముక్కుడు) కాయ (వెయ్యి) | 7,800 – 8,000 |
| కొత్త (పచ్చి) కాయ (వెయ్యి) | 8,000 – 8,300 |
| కొబ్బరి నూనె (15 కిలోలు) | 2,180 |
| ఒక కిలో | 160 |

## తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం

**గదుల వివరాలు:** ఉచిత గదులు 3, రూ.50 గదులు 7, రూ.100 గదులు 25, రూ.500 గదులు 10 ఖాళీ ఉన్నాయి.

**సేవలు :** సహస్రదీపాలంకరణ సేవ 250, వసంతోత్సవం 200, ఆర్జిత బ్రహ్మోత్సవం 230 ఖాళీ ఉన్నాయి.

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

ఓం నమో వేంకటేశాయ

## ఆక్వా మార్కెట్


వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

| | | | |
|---|---|---|---|
| 20 కౌంట్ | 620 | 46–47 ,, | 370 |
| 25 ,, | 520 | 50 ,, | 360 |
| 30 ,, | 450 | 51–60 ,, | 330 |
| 32 ,, | 430 | 63–70 ,, | 310 |
| 40 ,, | 410 | 73–80 ,, | 290 |
| 42 ,, | 390 | 83–90 ,, | 270 |
| 43–45 ,, | 380 | 93–100 ,, | 250 |

## రావులపాలెం అరటి మార్కెట్

| రకం (గెల రూ.ల్లో) | కనిష్ట | గరిష్ట |
|---|---|---|
| కర్పూర | 150 | 450 |
| చక్కెరకేళీ (తెలుపు) | 150 | 400 |
| బుషావళి | 100 | 300 |
| బొంత (కూర అరటి) | 200 | 300 |
| అమృతపాణి | 200 | 430 |
| చక్కెరకేళీ (ఎరుపు) | 300 | 600 |

## అన్నవరం సమాచారం



**అన్నవరం :** సత్యదేవుని ఆలయానికి బుధవారం వచ్చే భక్తులకు స్వామివారి దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 50, ఇతర సత్రాలలో 100 గదులు ఖాళీ ఉన్నాయి. స్వామివారిని మంగళ వారం నాలుగు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 354 జరిగాయి. ముగ్గురు భక్తులు స్వామివారి నిత్య కల్యాణంలో పాల్గొన్నారు. సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ 15,000 విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.ఐదు లక్షలు ఆదాయం సమకూరింది.

మే ఐ హెల్ప్‌యూ ఫోన్ నెంబర్: 08868–239999
రిసప్షన్ ఫోన్ నెంబర్: 08868–238163

## బుల్లితెర

www.sakshi.com

**SAKSHI TV**

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

### టీవీలో ఈరోజు సినిమాలు



**జెమిని మూవీస్**
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



**మూవీస్ నౌ**
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




**హెచ్‌బీవో**
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్




**సోనీ పిక్స్**
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టొటెమ్



**మా మూవీస్**
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా




**జీ యాక్షన్**
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

## తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 30.9° / కనిష్టం : 25.5°

**నేడు :** ఓ మోస్తరు గాలులతో పలు చోట్ల వానలు కురవొచ్చు. మధ్యాహ్నం ఉక్కపోత ఉండవచ్చు. గరిష్టం : 30డి. కనిష్టం:25 డి.

**రేపు :** పలుచోట్ల వర్షం పడవచ్చు. ఆకాశం మేఘావృత మౌతుంది. ఉదయం నుంచి తేలికపాటి గాలులు వీస్తాయి. గరిష్టం : 31 డి. కనిష్టం : 26 డి.

**శుక్రవారం :** పలు ప్రాంతాల్లో తేలికపాటి వానలు కురవవచ్చు. ఉదయం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండొచ్చు. గరిష్టం : 31 డి. కనిష్టం : 26 డి.

## మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది.

2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.


**విచారణ కౌంటర్ 0883, 2487009**

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.

**2వ సర్వీసు :** చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.

**విచారణ కౌంటర్ : 0883–2004002**

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, కంబాలచెరువు - గంగాధర్ : 80999 95559, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745



# అమ్మానాన్నే ముద్దు.. మమ్మీడాడీ అనొద్దు

- ఘనంగా తెలుగుభాషా దినోత్సవం
- గిడుగును స్మరించుకున్న ప్రజలు



సరస్వతీఘాట్‌లోని తెలుగుతల్లి విగ్రహానికి ప్రముఖుల నివాళి



ప్రసంగిస్తున్న శతావధాని డాక్టర్ అబ్బిరెడ్డి పేరయ్యనాయుడు

రాజమహేంద్రవరం కల్చరల్ :

తెలుగుభాషా దినోత్సవాన్ని రాజమహేంద్రవరం నగరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆదిత్య డిగ్రీకళాశాలలో ఆ విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ మమ్మీడాడీ పదాలకు స్వస్తి చెప్పి, అమ్మానాన్న అని తెలుగులో పలకాలన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిలకమర్తి ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి పెరుమాళ్ల రఘునాథ్ మాట్లాడుతూ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో వ్యాపార సంస్థల బోర్డులు ఆయా ప్రాంతీయ భాషల్లోనే ఉంటాయని, తెలుగు రాష్ట్రాల రాజధాని నగరాలలో మాత్రం ఇంగ్లిషులో ఉండడం విడ్డూరమన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం పెరుమాళ్ల రఘునాథ్‌ను సత్కరించింది. ఇటీవల కళాశాల నిర్వహించిన తెలుగుభాషకు సంబంధించిన పోటీలలో విజేతలకు పెరుమాళ్ల రఘునాథ్ బహుమతులు అందించారు. తెలుగు ఉపన్యాసకురాలు బీవీ రమాదేవి వందన సమర్పణ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కేసీ సాగర్ పాల్గొన్నారు.

### భాష అడ్డుగోడ కాకూడదు

సమాజంలో పండితుల కన్నా ఇతరులు ఎక్కువ మంది ఉంటారని, భాషాంతర్గతమైన విజ్ఞానాన్ని వీరు అందుకోవడానికి భాష అడ్డుగోడ కాకూడదని శతావధాని, ఎస్‌కేటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్బిరెడ్డి పేరయ్య నాయుడు అన్నారు. మంగళవారం కళాశాల ఆడిటోరియంలో జరిగిన తెలుగుభాషా దినోత్సవంలో ఆయన ప్రసంగించారు. నేడు పుస్తకాలలో శిష్ట వ్యవహారిక భాష కనపడటానికి గిడుగు వెంకట రామ్మూర్తి చేసిన కృషే కారణమన్నారు. ఆత్మాభిమానం వంటిదే భాషాభిమానమన్నారు. కడియం నుంచి వచ్చిన విశ్రాంత తెలుగు పండితుడు డాక్టర్ దేవరకొండ నీలకంఠరావు మాట్లాడుతూ భాషా సాహిత్యాల వికాసానికి ప్రభుత్వం కన్నా స్వచ్ఛంద సంస్థలే ఎక్కువగా కృషి చేస్తున్నట్టు కనపడుతోందన్నారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి.ఎబెల్ రాజబాబు, కమలాషయిారా ప్రసంగించారు. ముందుగా కందుకూరి దంపతులు, గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

### కృష్ణార్జునులు భార్యాభర్తలు–నిజమేనా?

సంస్కృతం, తెలుగుభాషల్లోని చమక్కులను వివరిస్తూ అబ్బిరెడ్డి పేరయ్యనాయుడు 'కృష్ణార్జునులు భార్యాభర్తలు నిజమేనా?' అని విద్యార్థులను ప్రశ్నించారు. 'నిజమే, ద్రౌపదికి కృష్ణ అన్నపేరు ఉన్నదని సభ్యుల హర్షధ్వానాల మధ్య సభనుంచి సమాధానం వచ్చింది.

### సవతి తల్లి ప్రేమ చూపడం సరికాదు

తెలుగుభాషకు ప్రమాదం పొంచి ఉన్న తరుణంలో ప్రభుత్వం తెలుగుభాషపై సవతితల్లి ప్రేమను చూపడం సరి కాదని ఆధ్యాత్మికవేత్త సూర్యభాస్కరేంద్ర సరస్వతి అన్నారు. మంగళవారం సరస్వతీఘాట్‌లో కన్నా ఆశ్రయ్ ఫౌండేషన్, ఆర్టివ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. భాషాభిమానులు పాల్గొని తెలుగుతల్లి విగ్రహానికి పూజలు చేశారు. కన్నా ఆశ్రయ్ ఫౌండేషన్ చైర్మన్ గండి శకుంతలాదేవి, ఆర్టివ్ అధినేత కోరుకొండ గోపీచంద్, చిత్రకారుడు తాడోజు హరికృష్ణ పాల్గొన్నారు.

### తెలుగులోనే సంతకాలు చేయాలి

తెలుగువారందరూ తప్పనిసరిగా తెలుగులోనే సంతకాలు చేయాలని సాహితీవేత్త ఫణి నాగేశ్వరరావు కోరారు. మంగళవారం ఆంధ్రకేసరి డిగ్రీ కళాశాలలో జరిగిన తెలుగుభాషా దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కోర్టు తీర్పులు తెలుగుభాషలోనే వెలువడాలని కోరారు. అనంతరం ఫణి నాగేశ్వరరావును కళాశాల యాజమాన్యం సత్కరించింది. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ షేక్ అసదుల్లా అహమ్మద్, ప్రిన్సిపాల్ సీహెచ్ జోగినాయుడు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడుదాం

రాజమహేంద్రవరం రూరల్ : మమ్మీడాడీ సంస్కృతిని వదలి అమ్మనాన్న అనే తియ్యని తెలుగు మాటలను మాట్లాడాలని మహామహోపాధ్యాయ దోర్బల ప్రభాకరశర్మ విద్యార్థులకు సూచించారు. మోరంపూడిలోని శ్రీచైతన్య టెక్నోస్కూల్లో తెలుగుభాషా దినోత్సవాన్ని శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం యలమంచిలి నాగేంద్ర శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రభాకరశర్మ మాట్లాడుతూ వ్యవహారిక తెలుగుభాషకు గిడుగు రామ్మూర్తి పంతులు జీవం పోసారన్నారు. నేటి పత్రికలలో సాక్షి దినపత్రిక సాహిత్యరంగానికి పెద్దపీట వేస్తోందన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు ప్రిన్సిపాళ్లు రాజేష్, చంద్రశేఖర్, మదన్, సునీత బహుమతులను అందజేశారు.



దోర్బల ప్రభాకరశర్మను సత్కరిస్తున్న శ్రీచైతన్య టెక్నోస్కూలు యాజమాన్యం

## ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు ఉచిత శిక్షణ

కోటగుమ్మం : ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు వెళ్లే అభ్యర్థులకు 30 రోజులు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు రాజమహేంద్రవరం ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ వి.విజయరామరాజు ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఆసక్తి కల యువకులు ధవళేశ్వరం క్వాయర్ బోర్డు ప్రాంగణంలో వచ్చే నెల 1వ తేదీన హాజరుకావాలని సూచించారు.

## యోగాలో 'రాజమహేంద్రి'కి బహుమతులు

తాడితోట : రాజమహేంద్రి పీజీ డిగ్రీ కాలేజీ విద్యార్థులు యోగాలో ప్రతిభ కనబరిచారు. యోగదా సత్సంగ్ సొసైటీ ఆఫ్ ఇండియా రాజమహేంద్రవరం శాఖ ఇటీవల నగరంలో నిర్వహించిన యోగా పోటీలలో రాజమహేంద్రి జూనియర్ కళాశాలకు చెందిన విజయలక్ష్మి (సీనియర్ ఇంటర్) ప్రథమ, వేళంగిని (జూనియర్ ఇంటర్) ద్వితీయ, ఎన్.విజయ (జూనియర్ ఇంటర్) తృతీయ బహుమతి సాధించారు. ఆదిత్య కళాశాలలో జరిగిన పోటీల్లో ఆర్.భాగ్యశ్రీ, పి.సుష్మ లావణ్య, ఐ.కృష్ణవేణి బహుమతులు సాధించారు.

## అలరించిన సీతాకల్యాణం హరికథాగానం



హరికథాగానం చేస్తున్న విజయలక్ష్మి

రాజమహేంద్రవరం కల్చరల్ : తిరుమల తిరుపతి దేవస్థానం గాయకురాలు ఎల్.విజయలక్ష్మి గానం చేసిన ఆదిభట్ల నారాయణదాసు రచించిన సీతాకల్యాణం హరికథ భక్తులను అలరించింది. రాజమహేంద్రి గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పుష్కరాల రేవులోని శ్రీవైష్ణవ గణపతి సన్నిధిలో విజయలక్ష్మి చేసిన హరికథాగానానికి శంకరం హార్మనీ, ఖాన్ తబలా సహకారాలను అందించారు.

### సుందరకాండ పారాయణ

రాజమహేంద్రి గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పుష్కరాలరేవు వద్ద జరుగుతున్న గణపతి నవరాత్ర ఉత్సవాలలో భాగంగా పరస రాధాకృష్ణ సుందరకాండలోని 68 సర్గలను, యుద్ధకాండలోని పట్టాభిషేక సర్గను పారాయణ చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షురాలు, వైఎస్సార్ సీపీ కేంద్ర పాలక మండలి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో...

## నఖ చిత్రకారుడు రవి పరసకు అరుదైన గౌరవం



కాణిపాకం గణపతి ఆలయం ఈఓ పూర్ణ చంద్రరావుకు నఖ చిత్రాన్ని అందజేస్తున్న రవి పరస

తాడితోట : రాజమహేంద్రవరానికి చెందిన నఖ చిత్రకారుడు రవి పరసకు అరుదైన గౌరవం లభించింది. ఇప్పటివరకూ ఆయన వివిధ నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రూపాలలో తొమ్మిది వేలకు పైగా గణపతులను వేసి రికార్డు నెలకొల్పారు. ఈ సందర్భంగా రవి పరసకు కాణిపాకం గణపతి ఆలయంలో మేళతాళాలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అప్పటికప్పుడు గణపతిస్వామి నఖచిత్రాన్ని ఆలయ ఈఓ పూర్ణ చంద్రరావు పేరు వచ్చేలా గోటితో గీసి అబ్బుర పరిచారు.

## దాడులను అరికట్టాలి

దానవాయిపేట : పాలిథిన్ కవర్ల వ్యాపారులపై అధికారుల దాడులను అరికట్టాలని చాంబర్ ఆఫ్ కామర్స్ పాలక వర్గ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. చాంబర్ అధ్యక్షుడు బూర్లగడ్డ వెంకట సుబ్బారాయుడు మాట్లాడుతూ పాలిథిన్ కవర్ల వ్యాపారులపై అధికారుల దాడులను అరికట్టి, ఏఏ మైక్రాన్ల కవర్లు వినియోగదారులకు విక్రయించాలనే విషయంపై అవగాహన కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ వ్యాపారులు 50 మైక్రాన్లకు లోబడి ఉన్న పాలిథిన్ కవర్లు వినియోగించరాదన్నారు. కార్యక్రమంలో చాంబర్ గౌరవ కార్యదర్శి కాలెపు రామచంద్రరావు, జిల్లా ఫెడరేషన్ చాంబర్ ఆఫ్ ఇండస్ట్రీ చైర్మన్ నందెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా నాగార్జున పుట్టినరోజు వేడుకలు



నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న కందుల దుర్గేష్, రౌతు సూర్యప్రకాశరావు

దానవాయిపేట : సినీనటుడు అక్కినేని నాగార్జున పుట్టినరోజు వేడుకలను అక్కినేని నాగార్జున, నాగచైతన్య, అఖిల్ ఫాన్స్ నగర అధ్యక్షుడు కాటం రజనీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నేషనల్ బేసిక్ ఎయిడెడ్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ రాజమహేంద్రవరం అధ్యక్షుడు కందుల దుర్గేష్, సిటీ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 31వ డివిజన్ కార్పొరేటర్ మజ్జి నూకరత్నం, మజ్జి అప్పారావు, కుక్కా తాతబ్బాయి, వంగల దొరబాబు, ఆముదాల పెద్దబాబు, నాగార్జున ఫాన్స్ గౌరవ అధ్యక్షుడు ఆర్‌వీ రామరాజు, టి.రాజు, కె. భాను పాల్గొన్నారు.

తూర్పుగోదావరి | బుధవారం | ఆగస్టు | 30 | 2017 సాక్షి

# ఓట్లు మాయం

- 'సాక్షి' ముందే చెప్పింది
- ఒక్కో డివిజన్‌లో ఐదు నుంచి పదిశాతం గల్లంతు
- పట్టించుకోని యంత్రాంగం పోలింగ్‌శాతంపై ప్రభావం
- 64.78 శాతం మాత్రమే నమోదు
- ఆందోళనలో అభ్యర్థులు



ఓట్లు గల్లంతుకావడంపై 2వ డివిజన్‌లో ఎన్నికల శిబిరం వద్ద ఆందోళనవ్యక్తం చేస్తున్న నగర పౌరులు

కాకినాడ :

భార్యకు ఓటు ఉంటే.. భర్తకు లేదు. కుమారుడికి ఓటు ఉంటే తల్లికి లేదు. ఎన్నో ఎన్నికల్లో ఓటు వేసిన వయోవృద్ధులు ఈసారి ఓటుహక్కును వినియోగించులేకపోయారు. ఒకటి కాదు రెండు కాదు.. ఒక్కో డివిజన్ పరిధిలో ఐదు నుంచి పదిశాతం ఓట్లు గల్లంతయ్యాయి. ఈ విషయమై 'సాక్షి' ముందే హెచ్చరించింది. నగర పౌరులు పూర్తిస్థాయిలో ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేయడంలో అధికార యంత్రాంగం విఫలమైంది. ఫలితంగా ఎంతోమంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోకుండానే నిరాశతో వెనుతిరిగాల్సి వచ్చింది. కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటరు జాబితాలు గందరగోళంగా తయారయ్యాయి. ఒక ఇంటిలో నలుగురు ఓటర్లుంటే ఇరువురికి మాత్రమే ప్రస్తుత జాబితాలో ఓటు ఉండడం, మిగిలిన వారి పేర్లు లేకపోవడం, జాబితాలో పేరున్నా డోరు నంబర్లు మారిపోవడం తదితర కారణాలతో వందలాది మంది ఓటర్లు ఓటు హక్కును కోల్పోవాల్సి వచ్చింది. ఒక్కో డివిజన్‌లో ఐదు నుంచి పదిశాతం వరకు ఓట్లు ఈ విధంగా గల్లంతయ్యాయి. ఈ విషయమై ఈనెల 28న 'సాక్షి' దినపత్రికలో కథనం ప్రచురితమైన విషయం విదితమే. సమస్యను పరిష్కరించే దిశగా అధికార యంత్రంగా చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాలో సరిచూసుకునే వెసులుబాటు కల్పించలేదు. అభ్యర్థులు ఏర్పాటు చేసుకున్న శిబిరాలే దిక్కయ్యాయి. జాబితాల్లో తప్పులపై సమాధానం చెప్పే నాథులు కరువయ్యారు. దీంతో చేతిలో ఓటరు కార్డు ఉన్నా ఓటు వేసే వీలులేకపోవడంతో నగర పౌరులు నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది. మూడు పర్యాయాలుగా ఓటుహక్కును వినియోగించుకుంటున్నానని, డోర్ నంబరు మార్పు చేయడంతో ఈ ఎన్నికల్లో ఓటు వేయలేకపోతున్నానని రెండో డివిజన్‌కు చెందిన ఎస్.నిరంజన్ ఆవేదన వ్యక్తం చేశారు. తన భార్యకు మాత్రమే ఓటు ఉందని, తనకు మాత్రం రాలేదని ఐదో డివిజన్‌కు చెందిన వి. శ్రీనివాసరావు వాపోగా, 20 ఏళ్లుగా ఉన్న ఇంటి డోర్ నంబరు ఇప్పుడు మార్చేశారని ఓటే వేసే వీలులేకపోయిందని 26వ డివిజన్‌కు చెందిన దుర్గ తెలిపింది. పోలింగ్ స్టేషన్ల వద్ద సవరణ జాబితాలు ఏర్పాటుచేయలేదని పలువురు ఓటర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. డివిజన్ల పరిధిలోని ప్రాంతాలను మార్పు చేసినప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, జాబితాలు సరిచేసినప్పుడు సాంకేతిక లోపాలు ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లడానికి కారణమై ఉండవచ్చునంటున్నారు. నగరంలో దాదాపు 20 వేలకు పైబడి ఓట్లు గల్లంతై ఉండవచ్చునని భావిస్తున్నారు.



ఓటు జారి గల్లంతయ్యిందే..

- ఒక్కో డివిజన్ పరిధిలో ఐదు నుంచి పది శాతం ఓట్లు మాయం
- అయోమయంలో ఓటర్లు
- విజయావకాశాలపై ప్రభావం పడుతుందని బెంబేలెత్తుతున్న అభ్యర్థులు


ఓట్ల గల్లంతుపై 'సాక్షి'లో ప్రచురితమైన కథనం

## పోలింగ్‌పై ప్రభావం.. ఆందోళనలో అభ్యర్థులు

స్థానిక ఎన్నికల్లో ప్రతి ఓటూ కీలకం కావడంతో ఓట్లు గల్లంతవ్వడం అభ్యర్థులను బెంబేలెత్తిస్తోంది. 48 డివిజన్ల పరిధిలో మొత్తం ఓటర్లు 2,29,373 మంది ఉన్నారు. పోలింగ్ ప్రారంభం నుంచి అభ్యర్థులు ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. పోలింగ్ ముగిసే సమయం దగ్గరపడే కొద్దీ ఇంకా ఎవరెవరు మిగిలి ఉన్నారో ఏజెంట్లు ద్వారా సమాచారం తెప్పించుకుని వారిని పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చి ఓట్లు వేయించి పంపేందుకు ప్రాధాన్యమిచ్చారు. ఆయా కారణాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో 80 శాతానికి పైబడి పోలింగ్ జరుగుతుంది. కాగా కేవలం 64.78 శాతం మాత్రమే ఓట్లు పోలవ్వడం గమనార్హం. 1,48,598 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. తమను బలపరుస్తారని భావించిన పలువురి ఓటర్లకు సంబంధించి జాబితాలో తప్పులు దొర్లడంతో అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. జాబితాలో తప్పులు కారణంగా తమకు సానుకూలమైన ఓట్లు కోల్పోయామని ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

## 'బాబు' రాకతో పెరిగిన ధన ప్రవాహం

- ఎన్నిక కుతంత్రాలు చేసినా విజయం మాదే
- వైఎస్సార్ సీపీ సిటీ కో–ఆర్డినేటర్ 'ద్వారంపూడి'



ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి

**కాకినాడ:** చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో కోట్లాది రూపాయలతో ప్రలోభాలు, అధికార దుర్వినియోగాలకు టీడీపీ పాల్పడిందని వైఎస్సార్ సీపీ కాకినాడ సిటీ కో–ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి విమర్శించారు. మంగళవారం రాత్రి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తరువాత ఇక్కడకు కోట్లాది రూపాయలను తరలించారన్నారు.డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గతంలో ఎప్పుడు ఇలాంటి పరిస్థితులను చూడలేదన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని, అందువల్లే ఎలాగైనా ఈ ఎన్నికల్లో గెలవాలని విచ్చలవిడిగా మద్యం, డబ్బు పంపిణీ చేశారని ద్వారంపూడి ఆరోపించారు. ముఖ్యమంత్రి, మంత్రులే స్వయంగా పర్యవేక్షించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరించారన్నారు. అనేకచోట్ల బాహాటంగానే డబ్బు పంపిణీ చేశారన్నారు. వాస్తవాలను ప్రజలు కూడా గుర్తించారని, ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించగలరన్న ఆశాభావాన్ని ద్వారంపూడి వ్యక్తం చేశారు.

# దేశం తీరు ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం

- ప్రస్తుత ఎన్నికల్లో దిగజారి వ్యవహరించిన టీడీపీ
- కోట్లు కుమ్మరించి అధికార దుర్వినియోగం
- వైఎస్సార్ సీపీ నేతలు కన్నబాబు, బోస్

**కాకినాడ :** నంద్యాల, కాకినాడ ఎన్నికల్లో రూ.కోట్లు ఖర్చు చేసి అడుగడుగునా అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికార టీడీపీ వ్యవహారశైలి చూస్తే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదంగా కనిపిస్తోందని ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి వీరు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పోలీసుశాఖను అడ్డుపెట్టుకుని విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణీతోపాటు అడ్డుపడిన వైఎస్సార్ సీపీ నేతలపై ఎదురుదాడికి దిగి తప్పుడు కేసులు బనాయించిన తీరుచూస్తే ఈ ఎన్నికల్లో టీడీపీ ఎంత పతనావస్థకు చేరిందో అర్థమవుతోందన్నారు. ఎన్ని అడ్డదారులు తొక్కైనా గెలవడమే ప్రధానమన్న ధోరణిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన మంత్రివర్గ సహచరులు వ్యవహరించారన్నారు. అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ఇంటిలిజన్స్ అధికారులు కూడా ఇక్కడే తిష్టవేసి ప్రతికూలంగా ఉన్న ప్రాంతాలపై ఇచ్చిన నివేదికలు ఆధారంగా ప్రలోభాలకు తెరతీశారని విమర్శించారు. గతంలో ఏ పార్టీ కూడా ఇంతగా దిగజారిన పరిస్థితిని చూడలేదని కన్నబాబు, పిల్లి సుభాష్‌చంద్రబోస్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఓటమి చెందితే బీజేపీతో ఉన్న అనుబంధం తెగిపోతుందన్న భయంతో ఇలాంటి అకృత్యాలకు పాల్పడ్డారంటూ మండిపడ్డారు. మేధావులు సైతం టీడీపీ తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇందుకు కాకినాడ ఎన్నికల్లో నమోదైన ఓట్ల శాతమే నిదర్శనమన్నారు. నంద్యాలలో ముఖ్యమంత్రిపై జగన్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టిన అధికార పార్టీ నేతలు ప్రస్తుతం వ్యవహరిస్తున్న తీరు అంతకన్నా ప్రమాదకరంగా ఉందన్నారు. నైతిక విలువలకు తిలోదకాలిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ఇలాంటి విధానాలకు ఇకనైనా స్వస్తిపలకాలని హితవు పలికారు. లేని పక్షంలో సామాన్యుడు రాజకీయాల్లో మనుగడసాధించలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు.

### అడుగడుగునా ప్రలోభాలు

కార్పొరేషన్ ఎన్నికలు సందర్భంగా అడుగడుగునా ప్రలోభాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, జిల్లా అధ్యక్షుడు కన్నబాబు ఆరోపించారు. కొంత మంది పోలీసు సిబ్బంది దగ్గరుండి మరీ టీడీపీకి అనుకూలంగా ఓట్లు వేయించిన సంఘటనలు ఎదురయ్యాయన్నారు. అనేక ప్రాంతాల్లో తమ పార్టీ ఏజెంట్లను కూడా తీవ్ర ఇబ్బందులు పెట్టారన్నారు. టీడీపీకి చెందిన రౌడీషీటర్లు విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్నా పోలీసులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా తమ పార్టీ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించగలదన్న ధీమాను వ్యక్తం చేశారు. విలేకర్ల సమావేశంలో మండపేట, రాజమహేంద్రవరం, ముమ్మిడివరం, కో ఆర్డినేటర్లు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, గిరిజాల బాబు, పితాని బాలకృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు కర్రి పాపారాయుడు. మిండకుదిటి మోహన్, తాడి విజయ భాస్కరరెడ్డి, పార్టీనేతలు కుప్పాల వాసుబాబు, పేర్ని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్. చిత్రంలో జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు తదితరులు

## విరిగిన లాఠీ





కాకినాడలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జీ

## గేటు తెరవండి సార్



40 డివిజన్‌లో చివరి నిమిషంలో ఓటు వేయకుండా వెనుదిరుగుతున్న ఓటరు సలీమ్



దుమ్ముల పేటలో ఓటు వేస్తాను తలుపు తీయాలని కోరుతున్న ఓటరు

## స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంలు భద్రం


స్ట్రాంగ్ రూంలోకి ఈవీఎంలను తీసుకువెళ్తున్న ఎన్నికల సిబ్బంది

**కాకినాడ సిటీ :** కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ జరిగిన 196 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపర్చారు. సాయంత్రం పోలింగ్ ముగిసిన అనంతరం ఆర్ఎంసీలో ఈవీఎంల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయగా పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది వాటిని అందజేశారు. ఈవీఎంల స్వీకరణ, స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచే ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్తికేయ మిశ్రా స్వయంగా పర్యవేక్షించారు. జేసీ ఎ.మల్లికార్జున, కమిషనర్ ఆలీమ్‌బాషా, ట్రైనీ కలెక్టర్ ఆనంద్, జేసీ–2 రాధాకృష్ణమూర్తి, డీఆర్వో ఎం.జితేంద్ర, ఆర్డీవో ఎల్.రఘుబాబు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ... కోడ్ ఉల్లంఘించి..

- అధికార గర్వంతో వైఎస్సార్ సీపీ కార్యకర్తపై ఎమ్మెల్యే కొండబాబు చేతివాటం
- 32,33 డివిజన్ పోలింగ్ బూత్‌లలో అలజడి
- ఎమ్మెల్యే తీరుపై మండిపడ్డ ద్వారంపూడి
- పోలింగ్ బూత్ వద్ద ఘర్షణ వాతావరణం...


డివిజన్‌లో ద్వారంపూడిని అడ్డుకున్న పోలీసులు


ద్వారంపూడి నిరసనతో పోలింగ్ బూత్ నుంచి బయటకు వస్తున్న కొండబాబు

**కాకినాడ :**

ప్రశాంతంగా పోలింగ్ జరుగుతున్న 32, 33 డివిజన్‌ల్లో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అధికార గర్వానికి మంగళవారం సాయంత్రం రామకృష్ణారావుపేటలో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. తొలుత 33వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి వర్గీయులు, వైఎస్సార్ సీపీ అభ్యర్థుల మధ్య చోటు చేసుకున్న పోలింగ్ బూత్ ఏజెంట్ల విషయంపై ఎమ్మెల్యే కొండబాబు అక్కడికి చేరుకుని వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై బెదిరించే ధోరణిలో మాట్లాడే లోపు సిటీ కో–ఆర్డినేటర్ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అక్కడికి చేరుకుని ఇరువర్గీయులను సముదాయిస్తుండగా ఎమ్మెల్యే కొండబాబు 33వ పోలింగ్ బూత్‌లోకి వెళ్లారు. ఆయనతో పాటు ద్వారంపూడి కూడా బూత్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు లోపలికి వెళ్లేది కుదరదంటూ ద్వారంపూడిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు ఎమ్మెల్యే కోడ్ ఉల్లంఘించి లోపలకి వెళ్లొచ్చా? అంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేయగా అక్కడి పోలీసులు ఎమ్మెల్యే కొండబాబును వెనక్కి రప్పించారు. దీంతో వెనుదిరిగినా ఆయన అక్కసుతో 32వ డివిజన్‌లోని పోలింగ్ బూత్‌కు వెళ్లారు. ద్వారంపూడి ఇక్కడ కార్యకర్తలతో మాట్లాడుతుండగానే ఎమ్మెల్యే కొండబాబు పోలీసుల సమక్షంలోనే బూత్ లోపలి నుంచి బయటకు వస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్త సైదులను కొట్టడంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ద్వారంపూడి మళ్లీ అక్కడకు వచ్చేలోపు ఎమ్మెల్యే కొండబాబు జారుకున్నారు. దీంతో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు దిగడంతో డీఐజీ రామకృష్ణ, ఎస్పీ విశాల్ గున్నీ, డీఎస్పీలు సముదాయించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిటీ కో–ఆర్డినేటర్ ద్వారంపూడి స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కోడ్ ఉల్లంఘించి ఎమ్మెల్యే చేసిన ఘాతుకంపై పోలీస్ ఉన్నతాధికారులు, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## ‘బందోబస్తు’ భత్యం మాటేమిటి?

- టీఏ, డీఏలు ఇవ్వలేదని పోలీసుల ఆవేదన
- డైలీవేజు సంగతేంటని హోంగార్డుల గగ్గోలు

**కాకినాడ క్రైం:** కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన పోలీసులకు జిల్లా పోలీసు అధికారులు టీఏ, డీఏ చెల్లించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో విధులు నిర్వహించేందుకు పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, కృష్ణా, పశ్చిమ గోదావరి నుంచి సుమారు 500 మంది కాకినాడ వచ్చారు. ఇందులో ఎస్సై దగ్గర నుంచి కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డుల వరకు అందరూ ఉన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన తమకు సకాలంలో టీఏ, డీఏలు చెల్లించకపోవడంతో చేతి చమురు వదిలించుకోవాల్సి వస్తోందని వాపోయారు. నెలలో 15 రోజులు బందోబస్తు కోసం రాష్ట్రం నలుమూలలకు వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు సుమారు రూ.300 లు రవాణా, ఆహారపు చార్జీల కింద డిపార్టుమెంట్ చెల్లిస్తుందని, బందోబస్తు కోసం వచ్చిన తమకు ఈ సొమ్ము ఏమాత్రం సరిపోక పోవడంతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం బందోబస్తు కోసం ఈనెల 25న జిల్లాకు వచ్చామని, అప్పటి నుంచి కాకినాడలో ఎన్నికల బందోబస్తులో ఉండిపోయామన్నారు. ఇంటి నుంచి తెచ్చుకున్న డబ్బులు అయిపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. ప్రభుత్వ ఉద్యోగస్తుల పరిస్థితి ఇలా ఉంటే రోజువారీ వేతనంతో పని చేస్తున్న తమకు టీఏ, డీఏలు సకాలంలో చెల్లించకపోవడంతో డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయని హోంగార్డులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కాకినాడ ఇన్‌చార్జి డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావును వివరణ కోరేందుకు యత్నించగా అందుబాటులో లేరు.


# ఆ గెలుపు అధికార బరితెగింపు

- ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా
- గత ఉప ఎన్నికల్లో టీడీపీకి డిపాజిట్లు గల్లంతు
- 2019లో సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయం
- ముఖ్యమంత్రిగా జగన్ ప్రమాణం చేస్తారు



**తుని రూరల్ (తుని) :** నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపు అధికార బరితెగింపుతో వచ్చిందే తప్ప ప్రజాభిమానంతో కాదని ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా అన్నారు. మంగళవారం తునిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడారు. గతంలో జరిగిన 18 నియోజకవర్గాల ఉప ఎన్నికల్లో నాలుగు చోట్ల టీడీపీ డిపాజిట్లు కోల్పోయిందన్నారు. నంద్యాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గట్టి పోటీ ఇవ్వడమేకాకుండా 70వేల ఓట్లు సాధించారన్నారు. అధికారబలం, దౌర్జన్యాలు, ప్రలోభాలు, రూ.వందల కోట్లు కుమ్మరించి టీడీపీ గెలుపు సాధించిందన్నారు. 2019లో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ప్రజలు తమ ఆవేదనను ఓట్ల రూపంలో వెల్లడిస్తారన్నారు. ఆ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఆఖండ విజయం సాధిస్తుందని, జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవడం తథ్యమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడేళ్లకు జరిగిన ఒక్క ఉప ఎన్నికలో అధికార పార్టీ విజయం సాధించడం సాధారణమన్నారు. నంద్యాల ఉప ఎన్నిక రానున్న సాధారణ ఎన్నికలకు ప్రతిబింబం కాదన్నారు. ఇదే ఫలితం అప్పుడు ఉంటుందని టీడీపీ నాయకులు కలలు కనడం అవివేకమన్నారు. ఇప్పటికే మూడేళ్ల టీడీపీ ప్రభుత్వం అరాచకాలను ప్రజలు చవిచూశారన్నారు. సంక్షేమ పథకాలను అడ్డుపెట్టుకుని చంద్రబాబునాయుడు ప్రభుత్వాన్ని నెట్టుకు వెళ్తున్నారన్నారు. మరో రెండేళ్లు ఏవిధంగా నెట్టుకువెళ్లాలా అని ప్రజలు చూస్తున్నారని, ఐదేళ్ల అరాచకాలకు 2019లో ఫుల్‌స్టాప్ పెట్టేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. ఓటమి నుంచి జగన్‌మోహన్‌రెడ్డి విజయాలవైపు దూసుకువెళతారన్నారు.

# ఓటెత్తిన చై



12వ డివిజన్ ఏఎంజీ స్కూల్ పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు



దుమ్ములపేటలో ఓటు వేసేందుకు స్ట్రెక్చర్‌తో వస్తున్న వ్యక్తి



రామారావుపేటలో ఓటు వేసిన మహిళ చేతి సిరా గుర్తు పరిశీలిస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా



17వ డివిజన్‌లో ఘర్షణలో గాయపడిన వ్యక్తిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఎస్పీ మురళీమోహన్



21వ డివిజన్‌లో ఓటు వినియోగించుకుంటున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థిని బుర్రా విజయకుమారి





కార్పొరేషన్ ఎన్నికల్లో పెరిగిన పోలింగ్‌శాతం

2005 ఎన్నికల్లో
58.03 శాతం

ప్రస్తుతం
64.78 శాతం

నగరవ
వినియోగించ
ఒక్కరూ ఆం
ఎన్నికల పో
పార్టీ నేతల
కార్పొరేషన్
ఓటు హక్కు
మంది ఓటర్ల
ద్వారా 64.7
డగా 2005



ఆర్ఎంసీలో పోలింగ్ కేంద్రాలు నుంచి ఎన్నికలు సిబ్బంది తీసుకువచ్చిన సామగ్రి తీసుకుంటున్న దృశ్యం





దుమ్ములపేటలో ఓటు వేసేందుకు వికలాంగుడిని తీసుకువస్తున్న సహాయకుడు




కాకినాడ తిలక్‌స్ట్రీట్‌లో బారులు తీరిన ఓటర్లు



కాకినాడ 32వ వార్డులో పర్యటిస్తున్న ఏలూరు రేంజ్ డీఐజీ పీవీఎస్ రామకృష్ణ, చిత్రంలో రాజమండ్రి అర్బన్ ఎస్పీ రాజకుమారి



# తన్యం

...సులు ఓటెత్తారు. పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును ...ముకున్నారు. యువకులు, వికలాంగులు, వృద్ధులు, మహిళలు ఇలా ప్రతి ...మూ పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు వేశారు. కాకినాడ నగరపాలక సంస్థ ...లింగ్ మంగళవారం ప్రశాంతగా జరిగింది. కొన్ని డివిజన్లలో అధికార ...ఆగడాలు మినహా పోలింగ్ సజావుగానే సాగింది. 2005లో జరిగిన ఎన్నికలతో పోలిస్తే ఈ సారి సుమారు ఏడు శాతం అదనంగా ఓటర్లు వినియోగించుకున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో రెండు లక్షల 29వేల 373 ...కు, లక్షా 48వేల 595 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోవడం ...8శాతం ఓట్లశాతం నమోదైంది. ప్రస్తుత ఎన్నికల్లో 241 మంది పోటీప ఎన్నికల్లో 301 మంది పోటీపడ్డారు.

– కాకినాడ



తిలక్‌స్ట్రీట్‌లో బారులు తీరిన ఓటర్లు



ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి దంపతులు



దుమ్ములపేటలో చంటిబిడ్డతో ఓటు హక్కు వినియోగించుకున్న భార్యాభర్తలు



ఓటు హక్కు వినియోగించుకున్న వైఎస్సార్ సీపీ 30వ డివిజన్ అభ్యర్థిని రాగిరెడ్డి చంద్రకళాదీప్తి. భర్త ఫ్రూటీకుమార్



అమమ్మా, అమ్మ, నేను.



అన్నదాన సమాజంలో 34వ వార్డు పోలింగ్ కేంద్రంలో ఓటు వేసినట్టు చూపిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అభ్యర్థి పసుపులేటి వెంకటలక్ష్మి



ఓటు హక్కు వినియోగించుకున్న ముత్తా శశిధర్ దంపతులు



ఎమ్మెల్సీ బోస్ నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న పోలీసులు



12వ డివిజన్ ఏఎంజీ స్కూల్ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు బారులు



11వ డివిజన్‌లో ఓటర్లు బారులు తీరి ఉండడంతో తన బిడ్డను ఆడిస్తున్న తల్లి



ఓ పోలింగ్ బూత్‌వద్ద పరిస్థితులను పరిశీలిస్తున్న ఎస్పీ విశాల్ గున్ని



మాకో రూలు... వాళ్లకో రూలా? అంటూ రామారావుపేటలో పోలీసులను ప్రశ్నిస్తున్న 39వ డివిజన్ వైఎస్సార్ సీపీ అభ్యర్థిని బాదం మంగారత్నం



రామారావుపేటలో దివ్యాంగురాలైన కుమార్తెను వీల్‌ఛైర్‌లో తీసుకువచ్చి ఓటు వేయించి తీసుకువెళ్తున్న తండ్రి



ఇదెక్కడి గోల రా... బాబూ! (ఓటు వేసేందుకు వెళ్తున్న మహిళను ఓటు అభ్యర్థిస్తుండడంతో చెవ్వులు మూసుకువెళ్తున్న దృశ్యం)



పగోడా స్కూల్ పోలింగ్‌బూత్ వద్ద బారులు తీరిన ఓటర్లు

# సాక్షి క్లాసిఫైడ్స్

## Real Estate

### PLOT FOR SALE

■ రామేశ్వరం నుండి మాధవపట్నం మీదుగా కాకినాడకు వెళ్లుదారి రమేశ్వరంలో మెయిన్ రోడ్డును అనుకొని 3 బిట్లు P.NO:4,5 మొత్తం 471 చ।।గ।। స్థలం అమ్మకం. నో బ్రోకర్స్ ప్లై।। సంప్ర: 8247063661 [C-617249]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ।।గ।। రూ. 4900/–, 8200/– మీ సొంతం. ✆ 95057 22843 [B-367]

## Services

### BUSINESS OFFER



■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర।। ✆ 9642796420, 9642796421 [O-595429]

### GOLD FINANCE




■ బ్యాంకులు/ప్రైవేటు సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి, మార్కెట్టు ధరకు కొనబడును. Cont: 96039 41444. [R-840344]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

■ బ్యాంకులు, ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టు పెట్టిన బంగారాన్ని మా డబ్బులతో విడిపించి ఈ రోజు మార్కెట్ రేటును బట్టి కొనబడును. క్యారెట్‌నుబట్టి రేటు. Cont: 87121 66616 [R-860201]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

### HEALTH CARE



### WEIGHT LOSS

■ 5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14276]

### AYURVEDIC

■ దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆ యుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 7794009622. [H-691569]

### LEASE / RENT

■ Required industrial sheds of 25,000 sft to 40,000 sft with two sheds & with power for plastic industry. with in 50 km. surroundings. Rajahmundry & Mandapeta contact: 9502930303 [C-860775]

## Wanted

■ Wanted working partner (MLT) for a Diagnostic Lab & Clinic. Rjy - Cont : 94903 79924. [R-323]

■ రిజిస్ట్రేషన్ గుర్తింపు పొందిన సంస్థ నందు రికార్డు వర్క్ చేయుటకు అభ్యర్థులు కావలెను .జీతం:9000/- సంప్రదించండి: 78934 96089. [P- 856330]

■ చిన్నపిల్లల ఆసుపత్రి నందు NICU లో పనిచేయుటకు ANM/GNM చేసిన అనుభవం ఉన్న నర్సులు కావలెను. సిద్ధార్థ చిల్డ్రన్స్ క్లినిక్, కాకినాడ. ఫోన్ : 2364858, 94406 94269. [R-37]

■ ప్రముఖ MNC కంపెనీలో పని చేయుటకు యువతీ, యువకులు కావలెను. వ: 18–28 Qly : 10th నుండి PG వరకు, ఆకర్షణీయమైన జీతం మరియు ఉచిత వసతి కలదు. ✆ 88854 93140 [B-518]

■ సౌది ఎయిర్ పోర్ట్ లేబర్, లైట్ & హెవీ డ్రైవర్స్ దుబాయ్ కంపెనీ లేబర్, డీజిల్ మెకానిక్. 93941 33165, 94945 60315. Lic No. B0473/ MUM/PAR/1000+/5/8502/2009. [R-840486]

■ విజయవాడలోని ప్రముఖడిజిటల్ కలర్ ల్యాబ్‌కు రాజమండ్రి టౌన్, రాజానగరంలలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 91333 06655, 80961 85999 [B-610]

■ Hyd. లోని MMC హెల్త్‌కేర్ నందు పనిచేయుటకు ఆయాలు, నర్సులు, వార్డ్ బాయ్స్ కావలెను. జీ: 8–12వేలు. రూం+ భోజనం ఫ్రీ. సంప్ర: RTC కాలనీ, తిరుమలగిరి, Hyd. 9000638842. [HA-9242]

■ HYDలో ఇంట్లో ఉంటూ ఇంటి పనికి/వంట పనికి & వృద్ధులను/పిల్లలను చూసుకోవడానికి స్త్రీ /పురుషులు కావలెను వ।। 20–40 సం।। రూం +అకామిడేషన్. 9063230058/9063230059 [H-691567]

■ Wanted MBA Freshers (Males & Females) for marketing in a Reputed Educational organisation. ✆ 90308 93121 [B-599088]

■ డా।। శ్రీలత గారి ఆధ్వర్యంలో పిల్లలు లేని దంపతుల కొరకు, సంతానం కల్గి 20-30 సం।।లోపు స్త్రీ (మహిళ) అద్దె గర్భం కొరకు సరోగేట్ మదర్‌గా కావలెను. 10 నెలలు హైదరాబాదులో అకామిడేషన్ ఇచ్చి పారితోషికం ఇవ్వబడును. సంప్ర: 9700519985. [C-860782]

■ 70 సం।। వృద్ధురాలికి ఇంటివద్దనే ఉండి వంట, సేవ చేయుటకు ఎటువంటి బాదరబందీ లేకుండా విజయవాడలో పనిచేయుటకు ఆడమనిషి కావలెను. తగిన జీతం ఇవ్వబడును. 91332 28955 [G-597448]

■ బెడ్‌సైడ్ అటెండర్స్ (ఆయాలు) జీతం : 7,000, వంట వారు-భార్యభర్తలు లేదా ఇద్దరు ఆడవాళ్ళు జీతం 13,000, నర్సు జీతం : 8,000, హోల్డ్ ఏజ్ హోమ్, ఎం.వి.పి కాలనీ వైజాగ్. ఫోన్ : 92463 73968, 70135 17158 [V- 680262]

■ జెంట్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు కావలెను. అనుభవంబట్టి జీతం: 8,000/– నుండి 10,000/– లోకల్ వారికి ప్రాధాన్యత. Cont: ఉమామహేశ్వరరావు, శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, అపోలో హాస్పిటల్ తరువాత, మెయిన్‌రోడ్, కాకినాడ. [R-89]

■ Wanted Fresh Graduates. Male Below 25, Fluent in English For Post Of Medical Representatives. Attractive Salary + Allowances. Venue On : 02.09.2017 @ 10am to 1pm At Hotel Vishnu Residency, Opp : Ratna Palace Main Road, Rajamundry. For Further Details Contact : 92466 71435. [NA-7268]

■ కాకినాడ త్రివేణి సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాలలో పనిచేయుటకు GNM, ANM చేసిన నర్సులు, డెంటల్ చైర్ సైడ్ అసిస్టెంట్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఇంటర్వ్యూ : ఆగస్టు 30,31 తేదీల లో ఉ।। 10గం।।ల నుండి మ।। 1 గం।। వరకు., అడ్రస్ : 2–16–1, కనకదుర్గ గుడి ఎదురుగా, శిరంగు వారి వీధి, వెంకట్‌నగర్, ఆదిత్యస్కూల్ వద్ద, కాకినాడ. సెల్: 91770 87777. [R-43]



## గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# రూ.13.5 కోట్ల వ్యయంతో అన్నదాన భవనం

● టీటీడీ సత్రం స్థలంలో నిర్మించేందుకు ప్రతిపాదన ● 3న జరిగే పాలకమండలి సమావేశంలో దీనిపై చర్చ

అన్నవరం(ప్రత్తిపాడు) :

అన్నవరం దేవస్థానంలో రూ.13.5 కోట్ల వ్యయంతో నూతన అన్నదానభవన నిర్మాణానికి రంగం సిద్ధమైంది. టీటీడీ సత్రం స్థలంలో ఈ భవనం నిర్మించనున్నారు. రోజుకి 5,000 మంది భక్తులు భోజనం చేసేలా ఈ భవనంలో ఐదు హాల్స్, ఆహారపదార్థాల తయారీకి కిచెన్ ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు మంగళవారం వెల్లడించారు. ప్రస్తుతం సీఆర్‌ఓ కార్యాలయం దిగువన ఉన్న హాలులో భక్తులకు అన్నదానం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే అన్నదానం కోసం నూతన భవనాన్ని నిర్మించాలనే ప్రతిపాదన చాలా కాలంగా ఉంది. ప్రస్తుతం ఉన్న న్యూసీసీ సత్రం స్థలంలో ఓ బ్లాకుని కూల్చి ఆ స్థానంలో అన్నదాన సత్రం నిర్మించాలనే ప్రతిపాదన గతంలో వచ్చింది. భక్తుల వసతికి అనువుగా ఉన్న సత్రాన్ని కూల్చి అన్నదాన భవనం నిర్మించాలనుకోవడం సరైన నిర్ణయం కాదని విమర్శలు వెల్లువెత్తడంతో అధికారులు వెనక్కి తగ్గారు. ఖాళీగా ఉన్న టీటీడీ సత్రం స్థలంలో ఈ అన్నదాన భవనం నిర్మించాలనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది. గత జూన్‌లో అన్నవరం దేవస్థానం పర్యటనకు విచ్చేసిన దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జేఎస్‌వీ ప్రసాద్ టీటీడీ సత్రం స్థలంలోనే ఈ అన్నదానభవనం నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో అధికారులు ఈ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వచ్చే నెల మూడో తేదీన జరగనున్న దేవస్థానం పాలకమండలి సమావేశంలో దీనిపై చర్చించి ఆమోద ముద్ర వేస్తే దేవాదాయశాఖ కమిషనర్ అనుమతికి పంపిస్తారు. అక్కడ నుంచి అనుమతి రాగానే టెండర్లు పిలిచి నిర్మాణం ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.



అన్నదానభవనం నిర్మించనున్న టీటీడీ సత్రం స్థలం

# ఒకరు భాష కోసం.. మరొకరు క్రీడల కోసం..

ఇద్దరూ జాతికి అంకితమయ్యారు : నన్నయ వీసీ ఆచార్య ముత్యాలునాయుడు

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం) : ఒక భాష కోసం, మరొకరు క్రీడల కోసం తమ జీవితాలనే ఫణంగా పెట్టి, జాతి గర్వించదగిన ఆదర్శనీయులుగా నిలిచారని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎం. ముత్యాలునాయుడు అన్నారు. యూనివర్సిటీలో తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని సేవలందించిన గిడుగు రామ్మూర్తి, హాకీ మాంత్రికుడిగా పేరొందిన ధ్యాన్‌చంద్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య ముత్యాలునాయుడు మాట్లాడుతూ తెలుగు భాష ఉద్యమంలో గిడుగు పిడుగులా దూసుకెళ్లి జాతికి వన్నె తీసుకువచ్చారన్నారు. అలాగే క్రీడా మాంత్రికుడిగా పేరొందిన ధ్యాన్‌చంద్ క్రీడల్లో మూడు బంగారు పతకాలను సాధించి భారత జాతి ఖ్యాతిని పెంచారన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో బాగా రాణించాలన్నారు. మరో ముఖ్యఅతిథి పెరుమాళ్ల రఘునాథం మాట్లాడుతూ తెలుగు భాషను వ్యవహారిక భాషగా తీసుకురావడంలో గిడుగు చేసిన ప్రయత్నంలో భాగమే నేడు వాడుకలో ఉన్న భాషగా పేర్కొన్నారు. ఇప్పుడున్న పత్రికలు, కరపత్రులు మున్నగున్నవి సామాన్యులకు అర్థమయ్యే భాషలోకి రావడానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. గిడుగు తాతగారైన చిలకమర్తి చిత్రపటాన్ని ఉపకులపతికి కానుకగా బహూకరించారు. అనంతరం యూనివర్సిటీలో వారం రోజులుగా నిర్వహిస్తున్న వివిధ రకాల క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ కెఎస్ రమేష్, డాక్టర్ కె. సుబ్బారావు, డాక్టర్ ఎ. మట్టారెడ్డి, డాక్టర్ వి. పెర్సిస్, డీన్స్ డాక్టర్ పి. సురేష్‌వర్మ, డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, ఈసీ మెంబరు డాక్టర్ పి. విజయ నిర్మల, అధ్యాపకులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, డాక్టర్ తలారి వాసు, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ లక్ష్మీనరసమ్మ, డాక్టర్ ఎలీషాబాబు, తదితరులు పాల్గొన్నారు.



నన్నయ ఉపకులపతి ఆచార్య ముత్యాలునాయుడికి చిలకమర్తి చిత్రపటాన్ని బహుకరిస్తున్న పెరుమళ్ల రాఘునాథం

## నన్నయ నూతన రిజిస్ట్రార్‌గా డాక్టర్ అశోక్



రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం) : ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా డాక్టర్ టి.అశోక్ నియమితులయ్యారు. యూనివర్సిటీలో రెండు వర్గాల మధ్య తలెత్తిన వివాదాల నేపథ్యంలో ఇక్కడ ఉన్న రిజిస్ట్రార్ ఆచార్య ఎ.నరసింహరావు తన పదవికి రాజీనామా చేయడం, ఆయన స్థానంలో చీఫ్ ఎగ్జామినర్‌గా ఉన్న డాక్టర్ టి.మురళీధర్ అదనపు బాధ్యతలు నిర్వర్తించడం విదితమే. కాగా డాక్టర్ అశోక్ ఇప్పటి వరకు యూనివర్సిటీ పరిధిలోని కాకినాడ ఎంఎస్‌ఎన్ క్యాంపస్‌లో ప్రత్యేకాధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో అదే క్యాంపస్‌లో ఇంగ్లిష్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, పీజీ సెంటర్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా, చీఫ్ వార్డెన్‌గా, ఆంగ్ల శాఖాధిపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాజోలు, పులివెందుల డిగ్రీ కళాశాలల్లో కూడా పనిచేశారని ఉపకులపతి ఆచార్య ఎం.ముత్యాలునాయుడు అన్నారు. తనపై ఉంచిన బాధ్యతలను త్రికరణ శుద్ధిగా నెరవేరుస్తానని రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అశోక్ తన భావాలను వెల్లడించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ కేఎస్ రమేష్, డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ వి.పెర్సిస్, డీన్స్ డాక్టర్ పి.సురేష్ వర్మ, డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, ఈసీ మెంబర్ డాక్టర్ పి.విజయనిర్మల, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్. లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాలకూ హక్కులుంటాయి





మూగజీవాలు (అంతరచిత్రం) డాక్టర్ ఎం.రామకోటేశ్వరరావు

రాయవరం (మండపేట):

మనుషులకే కాదు మూగ జీవాలకూ హక్కులుంటాయి. మూగ జీవి పట్ల దయతో ఉండడం మానవుల బాధ్యత. ఎవరైనా మూగజీవాల హక్కులను అతిక్రమిస్తే శిక్షార్హులవుతారు. మూగజీవాలకు రక్షణ కల్పిస్తున్న చట్టాల వివరాలను రాయవరం ఏరియా పశువైద్యశాల ఏడీ డాక్టర్ ఎం.రామకోటేశ్వర రావు ఇలా వివరిస్తున్నారు..

**మూగజీవాలకు రక్షణగా నిలుస్తున్న చట్టాలివే..**

ఐపీసీ 428, 429 ప్రకారం ఏ జంతువునైనా కొట్టడం, హింసించడం, చంపడం నేరం. పెంపుడు జంతువులను బయట అనాథలుగా వదిలిపెట్టడం నేరం. జంతువులను వాటికి కేటాయించిన పశు వధ శాలలో మాత్రమే వధించాల్సి ఉంటుంది. కోళ్లతో సహా అదేవిధంగా వధించాలి. ఎక్కడ పడితే అక్కడ వధించడం నేరం. 2011 ఏబీసీ నిబంధనల ప్రకారం అధీకృత వ్యక్తులు లేదా సంస్థలు మాత్రమే వీధి కుక్కలను పట్టి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసి వదిలి పెట్టాలి. 1960 పీసీఏ చట్టంలోని సెక్షన్ 11(4)హెచ్ ప్రకారం జంతువులకు ఇచ్చే ఆహారం, నీళ్లు, నివాసం శుభ్రంగా ఉండాలి. ఎక్కువ కాలం వాటిని ఒకే స్థానంలో కట్టి ఉంచడం, వాటి ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చూపడం నేరం. 1972 వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ సెక్షన్ 9 ప్రకారం కోతులను, చిలుకలను బంధించి సొంతం చేసుకొనడం నేరం. 1960 పీసీఏ యాక్ట్ సెక్షన్ 22(జీజీ) ప్రకారం ఎలుగు బంట్లు, కోతులు, పులులు, సింహాలు, ఎద్దులకు తర్ఫీదు ఇప్పించి వినోదం కోసం ఉపయోగించరాదు. 2001 స్లాటర్స్ హౌస్ రూల్స్ రూల్ 3 ప్రకారం జంతుబలులు చట్ట విరుద్ధం. 1960 పీసీఏ యాక్ట్ పలు సెక్షన్ల ప్రకారం పశువులకు పందాలను ఏర్పాటు చేయడం, వాటిని ప్రోత్సహించడం, అందులో పాల్గొనడం చట్టరీత్యా నేరం. 148-సీ, 135-సీ ఆఫ్ డ్రగ్స్‌అండ్ కాస్మొ టిక్స్ నిబంధనల ప్రకారం కాస్మోటిక్స్ తయారీ కోసం ప్రయోగశాలలో జంతువులను ఉపయోగించడం నేరం. 1972 వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ సెక్షన్ 38జే ప్రకారం జూలో ఉన్న జంతువులకు ఆహార పదార్థాలను సరఫరా చేయునపుడు వాటిని ఏడిపించడం, వెక్కిరించడం, హేళన చేయడం చట్ట విరుద్ధం. 1972 వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ సెక్షన్ 9 ప్రకారం క్రూర జంతువులైన పాములను పట్టుకొనడం, విషం తీయడం, వాటిని కొట్టడం, వాటితో విన్యాసాలు చేయించడం చట్ట విరుద్ధం. పక్షిజాతులను పట్టుకొనడం, అమ్మడం, పంజరాల్లో బంధించడం నేరం. 2001 మోటార్ వెహికల్ చట్టం సెక్షన్ 11(1)(డి) ప్రకారం జంతువులను రవాణా చేసేటపుడు వాటికి సరైన సదుపాయాలు ఏర్పాటు చేయకుండా రవాణా చేయడం వల్ల అవి బాధకు గురవుతాయి. ఇది కూడా చట్టరీత్యా నేరం.

## బంగారు బాల్యాన్ని హరించవద్దు

**కాకినాడ రూరల్ :** నేడు చదువుల పోటీలో పిల్లలు బంగారు బాల్యాన్ని కోల్పోతున్నందున ముఖ్యంగా తల్లిదండ్రులు వారి ఆనందానికి ప్రాధాన్యతనివ్వాలని బాలల సంరక్షణ జిల్లా అధికారి వెంకట్రావు పేర్కొన్నారు. మంగళవారం రమణయ్యపేట ఎన్టీఆర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా శిశుసంజీవని కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సదస్సునుద్దేశించి మాట్లాడారు. గతంలో బాల్యం ఏ చీకూచింతాలేని ప్రయాణమని, ఆట పాటలతో సరదాగా సాగేదన్నారు. ఆసక్తి, ఆడే శక్తి ఉన్నంత వరకూ ఆడేవారన్నారు. నేడు నిరంతరం చదువు మీదే ధ్యాసన్నారు. కొద్దిగా విరామ దొరికితే కంప్యూటర్లు, సెల్‌ఫోన్లలో గేమ్స్‌కు అతుక్కుపోతున్నారన్నారు. పిల్లలతో వ్యాయామాన్ని చేయించి ఆటలు ఆడించాలన్నారు. దీనివల్ల శరీరానికి, మెదడుకు బలాన్నిచ్చినట్లవుతుందని తద్వారా వ్యక్తిత్వం ఇనుమడిస్తుందని వెంకట్రావు తెలిపారు.

## నోటా ఆప్షన్ లేకపోవడం దారుణం

**కాకినాడ లీగల్ :** కాకినాడ నగర కార్పొరేషన్ ఎన్నికల్లో వినియోగించిన ఈవీఎమ్‌లలో నోటా ఆప్షన్ లేకపోవడం దారుణమని పలువురు ఓటర్లు ఆందోళన వ్యక్తం చేసారు. తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళ్లిన ఓటర్లకు నోటా ఆప్షన్ లేకపోవడం అశ్చర్యానికి గురిచేసింది. దీనిపై పలువురు ఓటర్లు సంబంధిత అధికారులను ప్రశ్నించారు. కాకినాడ నగరం అభివృద్ధికి నోచుకోవడం లేదని దీనికి రాజకీయ నాయకులే కారణమని ఒక యువకుడు వాపోయాడు. 39వ వార్డులో పోటీచేస్తున్న అభ్యర్థుల్లో తమ వార్డును అభివృద్ధి చేసే సత్తా ఎవరికీ లేదని అందువల్లే తాను నోటాకు ఓటు వేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. నోటా ఆప్షన్ లేకపోవడంపై జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్నా విలేకర్లు అడుగగా పార్లమెంటు ఎన్నికల్లో ఉన్నాయని, ప్రస్తుతం వచ్చిన ఈవీఎంల్లో ఆ సౌకర్యం లేదన్నారు.

## హడావుడి ఎన్నికల వల్లే ఓట్ల గల్లంతు

**బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ) :** కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు హడావుడిగా నిర్వహించిన కారణంగానే చాలా డివిజన్‌లో ఓట్లు గల్లంతయ్యాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉంగరాల చినబాబు మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. కోర్టు కేసు నేపథ్యంలో ఎన్నికల కమిషన్ హడావుడిగా నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఇష్టానుసారంగా ఓట్లు తొలగించారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా స్థానికంగా ఉన్నవారి ఓట్లు ఓటరు జాబితాలో లేకపోవడం దారుణమన్నారు. ఒక డివిజన్‌లో ఉండాల్సిన ఓట్లు వేరే డివిజన్‌కు బదిలీకావడంతో చాలామంది తమ ఓటుహక్కు వినియోగించుకొనలేకపోయారన్నారు. 12 సంవత్సరాల తర్వాత ఓటును వినియోగించుకొనే హక్కును సైతం అధికారులు కాలరాశారని పేర్కొన్నారు.

## రహదారి అభివృద్ధికి రూ.25 కోట్లు

**కాకినాడ సిటీ :** సామర్లకోట-గోకవరం రహదారి వెడల్పు, అభివృద్ధికి కేంద్ర ఉపరితల రవాణాశాఖ రూ.25 కోట్లు మంజూరు చేసినట్టు పార్లమెంట్ సభ్యులు తోట నరసింహం తెలిపారు. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణాశాఖ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం వచ్చినట్టు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సామర్లకోట నుంచి ఏజెన్సీ వైపునకు వెళ్లేందుకు ప్రధాన రహదారి అయినందున ఇటీవల కాలంలో ట్రాఫిక్ ఎక్కువగా పెరిగిందన్నారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## పంట నష్టంపై విచారణ

**సీతానగరం (రాజానగరం) :** మండలంలోని రామచంద్రపురానికి చెందిన రైతుల పిటిషన్‌పై విచారణ నిర్వహించామని తహసీల్దార్ కనకం చంద్రశేఖరరావు మంగళవారం తెలిపారు. తమ పంట పొలాలు పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ నుంచి వచ్చే నీటితో ముంపునకు గురవుతున్నాయని మండలంలోని రామచంద్రపురానికి చెందిన రైతులు పిటిషన్ అందించారన్నారు. ఆర్ఐ సత్య విజయవేణి, వీఆర్వో వసంత దీనిపై విచారణ చేశారన్నారు. రామవరపు ఆవ నుంచి వచ్చే నీరు, ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ నుంచి వచ్చే నీటితో సుమారు 80 ఎకరాలు పంట పొలాలు నీట మునిగే అవకాశం ఉందని విచారణలో తేలిందన్నారు. ఇందులో పైప్‌లైన్ లీకేజీతో వచ్చే నీరు కారణంగా సుమారు 40 ఎకరాలు నీట మునుగుతున్నాయని తెలిపారు. ఈ విషయమై నివేదికను రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్‌కి అందజేస్తామన్నారు. ఇరిగేషన్ శాఖాధికారులకు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని సూచించామని తహసీల్దార్ చంద్రశేఖరరావు తెలిపారు.

## అలరించిన జుగల్ బందీ



జుగల్‌బందీలో పాల్గొన్న వయొలిన్ విద్వాంసులు పేరి త్యాగరాజు

**కాకినాడ కల్చరల్ :** సూర్యకళామందిర్‌లో శ్రీరామసమాజం ఆధ్వర్యంలో అయిదు రోజుల నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన కర్ణాటక హిందుస్థానీ జుగల్‌బందీ శ్రోతలను అలరించింది. ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ప్రముఖ వయొలిన్ విద్వాంసులు పేరి త్యాగరాజు, సితార్ విద్వాంసులు ఇర్ఫాన్‌ఖాన్, తబల విద్వాంసులు పవన్‌కుమార్, మృదంగం విద్వాంసులు ఫల్గుణ్ జుగల్‌బందీ సంగీత కచేరిలో పాల్గొన్నారు. ముందుగా హంసధ్వని రాగంలో వాతాపి గణపతి కీర్తనను, చారుకేశి రాగంలో రాగం తానం పల్లవి కీర్తనతో పాటుగా అన్నమయ్య కీర్తనలు ఆలపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. ఈకార్యక్రమానికి ముందు మొసలి గంటి రమ గాత్ర కచేరి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సమాజం వ్యవస్థాపక కార్యదర్శి మునుగంటి వెంకట్రావు, అధ్యక్షుడు అకొండి శ్రీనివాసరావు, సీతారామాంజనేయులు, వక్కలంక రామకృష్ణ, శేషుకుమారి పాల్గొన్నారు.

# ఏకపక్షంగా ఎన్నికలు

- 25వ డివిజన్‌లో అధికార పార్టీ అత్యుత్సాహం
- పోలింగ్ సమయంలోనూ ప్రలోభాలు
- బూత్‌లలోనే అధికారపార్టీ అభ్యర్థుల ప్రచారం



25వ డివిజన్‌లో పోలింగ్ కేంద్రానికి దగ్గరలో ఉండి ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి

**కాకినాడ :** కాకినాడ నగరపాలక సంస్థలోని 25వ డివిజన్‌లో మంగళవారం జరిగిన పోలింగ్‌లో అధికార టీడీపీ నేతలు, అభ్యర్థులు అత్యుత్సాహం ప్రదర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల బూత్‌లముందు క్యూలో నిల్చున్న ఓటర్లను పలకరిస్తూ అధికారపార్టీ అభ్యర్థులు ప్రచారం నిర్వహించారు. ప్రతిపక్షపార్టీ, ఇండిపెండెట్ అభ్యర్థులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నా సరే.. అధి కారులు, పోలీసులు అధికారపార్టీ అభ్యర్థులకు సహాయ సహకారాలు అందించారు. నిబంధనలకు విరుద్దంగా టీడీపీ అభ్యర్థి కామాడి సీత పోలింగ్ బూత్‌కు సమీపంలో నిల్చుని ఓట్లు వేసేందుకు వస్తున్న ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు ప్రయత్నించగా వైఎస్సార్ సీపీ, ఇండిపెండెంట్‌లను పోలీసులు 150 మీటర్ల దూరంలో కుర్చోబెట్టారు. టీడీపీ అభ్యర్థి భర్త పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారంటూ ప్రతిపక్షం, ఇండిపెండెంట్‌లు ఆందోళనలు చేపట్టినా అధికారులు, పోలీసులు పట్టించుకోలేదు. ఎట్టకేలకు స్థానికులు ఆర్వోకు ఫిర్యాదు చేయడంతో సమస్య కొంతమేర పరిష్కారమైంది.

# స్థానికేతరులకు ఓట్లు..

## ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు



ఎన్నికల అధికారి పి. నారాయణమూర్తికి ఫిర్యాదు చేస్తున్న 43వ డివిజన్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి వెంకటగిరి

**బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ) :** కాకినాడ కార్పొరేషన్‌కు మంగళవారం జరిగిన పోలింగ్‌లో చాలా సిత్రాలు చోటు చేసుకున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా స్థానికంగా ఉన్నవారి ఓట్లు కనిపించకుండా పోయినా స్థానికేతరులకు మాత్రం ఓట్లు ఉండటం విశేషం. 43 డివిజన్‌లోని బాలయోగి వీధిలో 64-16-40 డోర్‌నెంబర్ 40 ఓట్లు ఉన్నాయి. వాస్తవానికి అక్కడ ఆ డోర్‌నెంబర్ లేనేలేదు. అధికార పార్టీ అభ్యర్థి పక్కా ప్రణాళిక ప్రకారం ఆ డివిజన్‌లో స్థానికేతరులకు ఓట్లు నమోదు చేయించారు. ఎన్నికలు నిర్వహించే ముందు కార్పొరేషన్ అధికారులు ఓటరులిస్ట్ అభ్యంతరాలు తీసుకొనే సమయంలో ఈ డోర్‌నెంబర్‌లో ఓట్లు లేవు. ఎన్నికలకు సిద్ధమైన తర్వాత అభ్యర్థులకు ఇచ్చిన ఓటర్లు జాబితాకు అదనంగా 40 ఓట్లుతో వేరే పేజీ జత చేశారు. ఈ విషయాన్ని అక్కడ పోటీచేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోకా వెంకటగిరి, స్వతంత్ర అభ్యర్థి నమ్మి సత్యవాణి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం స్థానికేతరులు ఓట్లు వేసేందుకు రావడంతో పోలింగ్ ఏజెంట్లు అభ్యంతరం చెప్పారు. వారికి ఈ ప్రాంతమే కాదని ఓట్లు వేయనిచ్చేది లేదని పట్టుపట్టారు. దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. విషయం బయటకు పొక్కడంతో ఇరుపార్టీలకు చెందిన వారు పోలింగ్ బూత్ వద్దకు చేరుకొనేందుకు గుంపులుగా వచ్చేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐ రాజేష్ , జిల్లా ఎస్పీ విశాల్‌గున్నికి అక్కడ పరిస్థితిని ఫోన్‌లో వివరించారు. వెంటనే అక్కడికి మొబైల్‌పార్టీ పోలీసులు పంపారు. టీడీపీ అభ్యర్థి జేడీ పవన్‌కుమార్ వారికి ఎందుకు ఓట్లు ఇవ్వరని పోలింగ్ సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. దీంతో ఎన్నికల జోనల్ అధికారి పి నారాయణమూర్తి ఇరువురు వాదనలు విన్నారు. వారికి ఓట్లు ఉండి, గుర్తింపు కార్డులు ఉంటే ఓటు వేయవద్దనే అధికారం తమకు లేదన్నారు. దీంతో వారు యథేచ్ఛగా ఓట్లు వేసుకున్నారు.

## రాజమహేంద్రవరం డైరీ

### నేడు దోర్బల ప్రభాకరశర్మ ప్రసంగం

**రాజమహేంద్రవరం కల్చరల్ :** ప్రసంగ తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు ప్రభుత్వ అటానమస్ కళాశాల ఆడిటోరియంలో మహామహోపాధ్యాయ డాక్టర్ దోర్బల ప్రభాకరశర్మ 'సంస్కృతభాషా వైశిష్ట్యము' అనే అంశంపై ప్రసంగిస్తారు. సభకు ప్రముఖ వాస్తు జ్యోతిష పండితుడు డాక్టర్ ప్రభల సుబ్రహ్మణ్య శర్మ అధ్యక్షత వహిస్తారు. ఈ మేరకు ప్రసంగ తరంగిణి వ్యవస్థాపకుడు కాల్నాధభట్ల సత్యనారాయణమూర్తి మంగళవారం ప్రకటన విడుదల చేశారు.

**రేపు భూమిపూజ**

అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహస్థాపనకు గురువారం ఉదయం 10 గంటలకు గోదావరి గట్టున పీవీ నరసింహారావు విగ్రహం వద్ద భూమిపూజ జరుగుతుందని రాష్ట్ర అల్లూరి సంస్థ వ్యవస్థాపకుడు పడాల వీరభద్రరావు ప్రకటనలో తెలిపారు.


## రైల్వేస్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచాలి

**రాజమహేంద్రవరం సిటీ :** రైల్వేస్టేషన్‌లో పరిశుభ్ర వాతావరణం ఉండేలా సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని విజయవాడ అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ వేణుగోపాల్ ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా భారతీయ రైల్వే జరుపుకొంటున్న స్వచ్ఛత పక్షోత్సవం నేపథ్యంలో మంగళవారం రాజమహేంద్రవరం వచ్చిన ఆయన స్టేషన్‌లోని పలు విభాగాలను పరిశీలించారు. 1.2 ప్లాట్‌ఫామ్స్, రిజర్వేషన్ కౌంటర్, టికెట్ బుకింగ్ కౌంటర్, స్టేషన్ ఆవరణ, పార్సిల్ కార్యాలయాలను తనిఖీ చేశారు. ఏసీ వెయిటింగ్ హాలు, సాధారణ ప్రయాణికుల విశ్రాంతి గదులను, వాష్‌రూమ్‌లను పరిశీలించి అనుక్షణం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆరోగ్యశాఖ విభాగ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పలు విభాగాలకు చెందిన అధికారులతో వీఐపీ గెస్టుహౌస్‌లో సమావేశమయ్యారు. కార్యక్రమంలో సీనియర్ డీఎంవో సత్యనారాయణరెడ్డి, ఐవోడబ్ల్యూ జాన్ విజయ్, స్టేషన్ మేనేజర్ ప్రభాకర్, స్టేషన్ చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ కేశవభట్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు.

## డివిజన్‌లో నమోదైన వర్షపాతం

**కోటగుమ్మం :** రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం వర్షం కురిసింది. రాజానగరం మండలంలో అత్యధికంగా 53.2 మిల్లీ మీటర్లు, కోరుకొండ మండలంలో అత్యల్పంగా 12.4 మిల్లీమీటర్లు నమోదైంది. ఆలమూరు మండలంలో 23.8, కడియంలో 49.2, రాజమహేంద్రవరం రూరల్‌లో 35.6, రాజమహేంద్రవరం అర్బన్‌లో 31.4, సీతానగరంలో 14.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## సాక్షి.. సినిమా



| | |
|---|---|
| కుమారి : | ఫిదా |
| అనుశ్రీ సినిమాస్ : | లై |
| గీతాఅప్సర: | జయ జానకి నాయక |
| శ్రీశివజ్యోతి : | జయ జానకి నాయక |
| రాజా : | వివేకం |
| రంభ : | ఆనందబ్రహ్మ |
| మేనక : | ఆన్‌బెల్‌క్రియేషన్ |
| స్వామి : | వివేకం |
| శ్యామల : | నేనే రాజు నేనే మంత్రి |
| ఊర్వశి : | వివేకం |
| సూర్య : | అర్జున రెడ్డి |
| సూర్యమినీ : | జంటిల్‌మేన్ |
| అశోక : | అర్జున రెడ్డి |
| నాగదేవి : | విఐపి-2 |

**ధవళేశ్వరం**

| | |
|---|---|
| మురళీకృష్ణ : | అర్జున రెడ్డి |

**నామవరం**

| | |
|---|---|
| వీఎస్ మహల్ : | జయ జానకి నాయక |

**కడియం**

| | |
|---|---|
| విజయ : | జయ జానకి నాయక |
| వెంకటసూర్య: | వివేకం |

# ఫుట్‌పాత్‌పై సూపర్ మార్కెట్

- ఆకట్టుకుంటున్న వస్తువులు
- సామాన్యుడికి అందుబాటు ధరలు
- ఆసక్తి చూపుతున్న నగరవాసులు





ఫుట్‌పాత్ దుకాణాల్లో వస్తువులు

**దానవాయిపేట :**

సూపర్ మార్కెట్లు, పెద్దపెద్ద షాపింగ్‌మాల్స్‌లో లభించే వస్తువులు నగరంలో ఫుట్‌పాత్‌లపై దర్శనమిస్తున్నాయి. వాటి ధర కూడా అందుబాటులోనే ఉంటోంది. వివిధ రకాల బొమ్మలు, గృహోపకరణాలు, ఫాన్సీ వస్తువులు, దుస్తులను చిరు వ్యాపారులు రోడ్లపైనే విక్రయిస్తున్నారు.

**ముఖ్యకూడళ్లలో దుకాణాలు**

నగరంలోని సుమారు మూడువేల మందికి పైగా చిరు వ్యాపారులు మెయిన్ రోడ్డు, కంబాల చెరువు, గోకవరం బస్టాండ్, డీలక్స్ సెంటర్, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతాల్లో దుకాణాలు వేస్తున్నారు. ఈ వస్తువుల నాణ్యత ఎలా ఉన్నా ధర మాత్రం సామాన్యుడికి అందుబాటులో ఉంటోంది. ఒడిశా, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యాపారులు నగరంలో పలుచోట్ల దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. అలాగే ప్రతి ఆదివారం మెయిన్ రోడ్డులో నిర్వహించే సండే బజార్ నగర వాసులను ఆకట్టుకుంటోంది. రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లపై వివిధ రకాల వస్తువులను విక్రయిస్తున్నారు.

**సందడిగా మొబైల్ క్యాంటీన్లు**

మెట్రో నగరాలకే పరిమితమైన మొబైల్ క్యాంటీన్లు నగర వాసులకు చేరువయ్యాయి. పెద్ద హోటళ్లలో అల్పాహారం ధరలు ఆకాశాన్ని అంటడం, మొబైల్ క్యాంటీన్లలో ధరలు అందుబాటులో ఉండడంతో జనం వీటిపై మక్కువ చూపిస్తున్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో ఆయా సెంటర్లలో ఏర్పాటు చేసిన మొబైల్ క్యాంటీన్ల వద్ద ప్రజలు క్యూ కడుతున్నారు.

**ప్రభుత్వం సాయం శూన్యం**

నగరంలోని చిరు వ్యాపారులను గుర్తించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పలు వర్తక సంఘాలు పెదవి విరుస్తున్నాయి. కేంద్రం ప్రవేశ పెట్టిన ముద్ర పథకం ద్వారా మొదట బ్యాంకులు పెద్దఎత్తున చిరు వ్యాపారులకు రుణాలు మంజూరు చేశాయి. ప్రస్తుతం మాత్రం రుణాలు అందరికీ అందడం లేదు.

## బ్రాందీషాపును తొలగించాలని ఆందోళన

**తాడితోట :**

గోరక్షణపేట సెంటర్‌లో స్వాతంత్ర్య సమరయోధులు విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు, పడాల రామారావు విగ్రహాలకు ఎదురుగా ఏర్పాటు చేస్తున్న బ్రాందీషాపును రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో బ్రాందీషాపు ముందు మహిళా సంఘాలు ఆందోళన నిర్వహించాయి. ఐద్వా రాష్ట్ర నాయకురాలు టి.సావిత్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.తులసి, రాజమహేంద్రి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పడాల లక్ష్మి, డివిజన్ నాయకులు బళ్లా అన్నపూర్ణ మాట్లాడుతూ బ్రాందీషాపు ఏర్పాటు చేస్తున్న 7, 13 డివిజన్లు మురికివాడలని, రెండు డివిజన్లలో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయన్నారు. ఇదే ప్రాంతంలో సత్య సాయిబాబా ఎయిడెడ్ స్కూల్, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు ఉన్నాయని తెలిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ప్రధాన రహదారైన గోరక్షణపేట రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుందని, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న బ్రాందీషాపును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. అనిశెట్టి పద్మ, బళ్లా శ్రీనివాస్, కుమార్, ప్రసాద్, పూర్ణిమారాజు తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఐద్వా మహిళా సంఘాల నాయకులు

## ఆటో ఢీకొని దంపతులకు గాయాలు

**రాజమహేంద్రవరం క్రైం :** ఆటో ఢీ కొన్న సంఘటనలో దంపతులకు గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవీపట్నం పెద్ద భీమ్ పల్లి కాలనీకి చెందిన కంగల రామన్న దొర, ఆయన భార్య వరలక్ష్మి మోటారు సైకిల్‌పై రాజమహేంద్రవరం వస్తున్నారు. రాజా థియేటర్ సమీపంలోని వచ్చేసరికి వెనుక నుంచి ఆటో ఢీకొంది. ఈ ఘటనలో భార్యాభర్తలిద్దరూ రోడ్డుపై పడిపోయారు. గాయాల పాలైన వీరిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## 31న ధవళేశ్వరం క్వాయర్‌బోర్డులో జాబ్‌మేళా

**ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్) :** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీన రాజమహేంద్రవరం ధవళేశ్వరం రోడ్డు దగ్గర ఉన్న క్వాయర్ బోర్డులో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.మల్లిబాబు ప్రకటనలో తెలిపారు. రక్ష సెక్యూరిటీ సర్వీసెస్‌లో రాష్ట్రంలో ఎక్కడైనా సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయడానికి పదోతరగతి ఉత్తీర్ణులై, 166 సెంటీమీటర్ల ఎత్తు, 19 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వయస్సు కలిగిన పురుషులు అర్హులన్నారు. జీతం రూ.12 వేలు ఉంటుందన్నారు. ఆసక్తి కలవారు 31వ తేదీ ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూకు హాజరవ్వాలన్నారు. మరిన్న వివరాలకు 97047 49704, 0884-2378490 నంబర్లను సంప్రదించాలన్నారు.

## హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి



ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**తాడితోట :**

హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతిని ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో రాజమహేంద్రవరం జోన్ పీఈటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన క్రీడా పరిశోధనాభివృది కేంద్రం డైరెక్టర్ సుంకర భాస్కరరావు మాట్లాడుతూ క్రీడా మహనీయుల స్ఫూర్తితో నేటి యువత చైతన్యవంతులై, తమలోని సృజనాత్మకత, ప్రతిభా పాటవాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్‌కేవీటీ ప్రిన్సిపాల్ డాక్టర్ పేరయ్య నాయుడు మాట్లాడుతూ ధ్యాన్ చంద్ సాధించిన విజయాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. సీరా గంగాధరరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. రాజమహేంద్రవరం పీఈటీ అసోసియేషన్ కార్యదర్శి రాజ్‌కుమార్, వ్యాయామ కళాశాల ఆచార్యులు కిషోర్ బాబు, జె.రాజ్‌కుమార్, వై.సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

## మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
   1) 1948 2) 1953
   3) 1955 4) 1956
2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
   ఎ) సమన్యాయ పాలన
   బి) ఏక పౌరసత్వం
   సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
   డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
   1) ఎ, బి 2) ఎ, బి, సి
   3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి
3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
   2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
   3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
   4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984
4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
   1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
   2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
   3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
   4) అత్యవసర అధికారాల వల్ల
5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
   1) ఆదేశిక సూత్రాలు
   2) సంక్షేమ సూత్రాలు
   3) ప్రాథమిక హక్కులు
   4) పౌరహక్కులు
6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
   1) సుప్రీంకోర్టు
   2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
   4) గ్రామసభ
7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
   1) లోక్‌సభను రద్దు చేయడం
   2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
   3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
   4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం
8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
   1) 142 2) 144
   3) 146 4) 147
9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
   1) షెడ్యూళ్లలో అంతర్భాగం
   2) భాగాల్లో అంతర్భాగం
   3) ఆర్టికళ్లలో అంతర్భాగం
   4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం
10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
    1) 1866 2) 1871
    3) 1884 4) 1862
11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్ఠంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
    1) ఒక నెల 2) మూడు నెలలు
    3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు
12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
    1) రాజ్యాంగబద్ధమైనవి
    2) సలహా సంఘాలు
    3) కార్య నిర్వాహక సంస్థలు
    4) శాసనపర సంస్థలు
13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
    1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
    3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
    4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో
14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
    1) రవీంద్ర వర్మ
    2) వి.టి. కృష్ణమాచారి
    3) ఎస్.ఎన్. ముఖర్జీ
    4) వరదాచారి అయ్యర్
15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
    1) అటార్నీ జనరల్
    2) యూపీఎస్సీ చైర్మన్
    3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
    4) ప్రధాన ఎన్నికల కమిషనర్
16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
    1) రెవెన్యూ 2) ఫైనాన్స్
    3) ప్రణాళిక శాఖ
    4) సాధారణ పరిపాలన శాఖ
17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
    1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
    2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
    3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
    4) పైవన్నీ
18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంచీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
    1) అటల్ బిహారీ వాజ్‌పేయి
    2) మన్మోహన్ సింగ్
    3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ
19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
    1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
    2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
    3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
    4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్
20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
    1) 1977 2) 1971
    3) 1989 4) 1991
21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
    1) రాంచీ 2) బిలాస్‌పూర్
    3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్
22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
    1) పుదుచ్చేరి 2) సిక్కిం
    3) గోవా 4) జమ్ము-కశ్మీర్
23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
    1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
    2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
    3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
    4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే
24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
    1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
    3) నార్వే 4) ఫ్రాన్స్
25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
    1) 1987, 2007 2) 1987, 2014
    3) 1997, 2014 4) 1997, 2007
26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
    1) రాజాజీ ఫార్ములా
    2) వేవెల్ ప్లాన్
    3) కేబినెట్ మిషన్ ప్లాన్
    4) మౌంట్ బాటెన్ ప్లాన్
27. **"Constitution Government in India"** గ్రంథ రచయిత ఎవరు?
    1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
    3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ
28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
    1) 307 2) 309
    3) 314 4) 317
29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
    1) 1, 2 2) 1, 3
    3) 1, 4 4) 1
30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
    1) ఇంగ్లిష్, రాజస్థానీ
    2) కశ్మీరీ, ఉర్దూ
    3) సంస్కృతం, కొంకణి
    4) డోగ్రీ, సంతాలీ
31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
    1) 12 2) 13
    3) 14 4) 15
32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
    ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
    సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
    1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
    3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి
33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
    1) 1974, 1996 2) 1976, 1996
    3) 1974, 1998 4) 1976, 1998
34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
    1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
    2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
    3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
    4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15
35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
    1) పబ్లిక్ బిల్లులు
    2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
    4) పైవన్నీ
36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
    1) జి.ఎం.సి. బాలయోగి
    2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
    4) మనోహర్ జోషీ
37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
    1) ఏడాది 2) రెండేళ్లు
    3) మూడేళ్లు 4) అనిశ్చితం
38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
    1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
    3) అటల్ బిహారీ వాజ్‌పేయి
    4) చంద్రశేఖర్
39. **"A Foreign Policy of India"** పుస్తక రచయిత ఎవరు?
    1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
    3) జవహర్ లాల్ నెహ్రూ
    4) దేవెగౌడ
40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
    1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
    2) మైనారిటీలు అధికారం చేపట్టడం
    3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
    4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు
41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
    ఎ) లోక్‌సభ స్పీకర్
    బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
    సి) ఉపరాష్ట్రపతి
    డి) ఉప ప్రధానమంత్రి
    1) బి, డి 2) ఎ, బి
    3) ఎ, డి 4) డి
42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
    1) 1994 2) 2004
    3) 2008 4) 2010
43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
    1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
    3) సుమిత్రా మహాజన్
    4) సుష్మా స్వరాజ్
44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
    1) 134 2) 136
    3) 137 4) 138
45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
    1) చంపకం దొరై రాజన్ కేసు
    2) ఎ.కె. గోపాలన్ కేసు
    3) బెలా బెనర్జీ కేసు
    4) శంకరీ ప్రసాద్ కేసు
46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
    1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
    3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్
47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
    1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
    3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం
48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
    1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
    3) సి.జి. సోమయ్య
    4) ఎం.పి. శర్మ
49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
    1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
    3) కేరళ 4) బిహార్
50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
    1) 2010 2) 2011
    3) 2012 4) 2013

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 2 | 3) 4 | 4) 1 | 5) 3 |
| 6) 2 | 7) 3 | 8) 4 | 9) 4 | 10) 1 |
| 11) 3 | 12) 2 | 13) 3 | 14) 4 | 15) 1 |
| 16) 4 | 17) 1 | 18) 2 | 19) 2 | 20) 3 |
| 21) 3 | 22) 3 | 23) 2 | 24) 3 | 25) 2 |
| 26) 3 | 27) 4 | 28) 2 | 29) 3 | 30) 1 |
| 31) 2 | 32) 3 | 33) 3 | 34) 2 | 35) 2 |
| 36) 3 | 37) 4 | 38) 2 | 39) 1 | 40) 3 |
| 41) 4 | 42) 2 | 43) 4 | 44) 2 | 45) 4 |
| 46) 2 | 47) 1 | 48) 2 | 49) 4 | 50) 3 |

తూర్పుగోదావరి | బుధవారం | ఆగస్టు | 30 | 2017 సాక్షి

# Who is the new Chief Justice of India?



**N. Vijayender Reddy**
*Subject Expert, Hyderabad.*

## GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali


13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico






17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

### KEY

| | | | |
|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 3 | 4) 3 |
| 5) 4 | 6) 3 | 7) 2 | 8) 4 |
| 9) 3 | 10) 1 | 11) 2 | 12) 2 |
| 13) 3 | 14) 4 | 15) 3 | 16) 4 |
| 17) 1 | 18) 4 | 19) 3 | 20) 2 |
| 21) 1 | 22) 2 | 23) 3 | 24) 4 |
| 25) 2 | 26) 3 | 27) 2 | 28) 4 |
| 29) 3 | 30) 3 | 31) 4 | 32) 2 |
| 33) 3 | 34) 4 | 35) 3 | 36) 3 |
| 37) 2 | 38) 4 | 39) 1 | 40) 4 |

## నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి




## గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| car | h | o | m | e | a | b |
| lip | m | y | p | p | r | q |
| worm | r | o | i | a | s | y |
| yoyo | o | y | l | n | s | u |
| home | w | o | t | d | u | i |
| panda | c | a | r | a | e | f |

## దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



## నాన్నా చెప్పవా?

# పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు-మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

## మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




## కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





## కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.





## రంగులు వేయండి





## కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



# విఘ్నేశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు

**అయినవిల్లి (పి.గన్నవరం) :** అయినవిల్లి విఘ్నేశ్వర స్వామికి మంగళవారం ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ రావిపాటి సుబ్బరాజు, ఈఓ మాచిరాజు లక్ష్మీనారాయణల ఆధ్వర్యంలో ప్రధానార్చకులు అయినవిల్లి సూర్యనారాయణమూర్తి పర్యవేక్షణలో స్వామిని పంచామృతాలు, ఈ రుతువులో దొరికే పండ్ల రసాలతో అభిషేకించారు. లక్షగరిక పూజ చేశారు. స్వామిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అమలాపురం గణపతి గ్రూప్స్ అధినేత మద్దూరి నాగేశ్వరరావు భక్తులకు 1800 లడ్డులను పంపిణీ చేశారు. కాకినాడ బీవీఎస్ శర్మ శిష్య బృందం వేణుగానం, తిరుపతి లక్ష్మీవల్లభ భజనమండలి భజన, అన్నవరం మడిపల్లి వెంకటేశ్వర బృందం బుర్రకథ, నల్లచర్ల, దూబచర్ల శారదా బృందం బుర్రకథ కార్యక్రమాలు జరిగాయి.



పుష్పాలంకృతుడైన అయినవిల్లి వినాయకుడు

# వనసీమను ముంచెత్తిన వాన

- ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగులు
- భూపతిపాలెం వద్ద విరిగిపడ్డ కొండచరియలు
- రాకపోకలకు తీవ్ర అంతరాయం
- కళకళలాడుతున్న జలాశయాలు

**గంగవరం (రంపచోడవరం) :**

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మన్యం అతలాకుతలం అయింది. ఏజెన్సీ ప్రాంతంలో కొండవాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. సోమవారం రాత్రి భారీ వర్షం కురిసి, వాగులు పొంగడంతో ఏజెన్సీ ఏడు మండలాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చాలా గ్రామాలలో లోట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రంపచోడవరం– భద్రాచలం రోడ్లో భూపతిపాలెం సమీపంలో రహదారిపై కొండచరియలు విరిగి పడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దేవీపట్నం– రంపచోడవరం రోడ్లో వెలగపల్లి వద్ద కాలువ వేగంగా ప్రవహించడంతో రాకపోకలు సాగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముసురుమిల్లి జలాశయం ప్రత్యామ్నాయ రహదారి వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు దెబ్బ తింది. కోట రోడ్లో పందిరిమామిడి– తాటివాడ మధ్య కొండవాగు పరవళ్లు తొక్కడంతో వై.రామవరం మండలానికి రాకపోకలకు అంతరాయం కలిగింది. గోకవరం – రంపచోడవరం రోడ్లో ఈతలపాడు వద్ద భారీ వృక్షం రహదారికి అడ్డంగా పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. గంగవరం మండలంలోని కన్నేరు, పెద్దేరు, పెద్ద కాలువ, బురద కాలువ, చప్పన గడ్డ వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఏజెన్సీలో గల జలాశయాల్లోకి భారీగా వర్షపు నీరు చేరుతోంది. గంగవరం మండలంలోని సూరంపాలెం జలాశయంలో నీటిమట్టం బాగా పెరిగింది. దేవీపట్నం మండలంలో దండంగి వద్ద వంతెన వాగు ప్రవాహానికి కొట్టుకుపోయింది. వై.రామవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి, మారేడుమిల్లి మండలాలలో కొండవాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాలతో ఏజెన్సీ గ్రామాల్లో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తమైంది. మరో పక్క గోదావరి వరదపై కూడా రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టారు.



గంగవరం మండలం జదేరు వద్ద పెద్దేరు వాగు పరవళ్లు



రంపచోడవరం-మారేడుమిల్లి రోడ్లో విరిగి పడ్డ కొండచరియలు



నీట మునిగిన రంపచోడవరం-భద్రాచలం రోడ్డు

# ఒకటిన కడియంలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నీ

**కడియం (రాజమహేంద్రవరం రూరల్) :** మండలంలోని వీరవరంలో సెప్టెంబర్ ఒకటిన జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు జగన్ యువసేన ఒక ప్రకటనలో తెలిపింది. సెప్టెంబర్ 2న వైఎస్ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ టోర్నీ ప్రారంభోత్సవానికి పార్టీ ప్రముఖులు హాజరవుతారని పేర్కొంది.

## సపక్‌తక్రా రాష్ట్రజట్టుకు సారథిగా సతీష్



సాధించిన కప్పు, పతకాలతో కేతా సతీష్

**అమలాపురం :** ఆంధ్రప్రదేశ్ సపక్‌తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో అమరావతిలో ఈనెల 29 నుంచి సెప్టెంబర్ 1 వరకూ జరిగే దక్షిణ భారత అంతర రాష్ట్రాల పురుషులు, మహిళల సపక్‌తక్రా పోటీల్లో అమలాపురం విత్తనాల వారి పాలేనికి చెందిన కేతా సతీష్ రాష్ట్ర జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రాష్ట్ర జట్టుకు నాయకత్వం వహించే బాధ్యతల కోసం ఈనెల 26న విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్‌లో సతీష్‌ను ఎంపిక చేసినట్లు జిల్లా సపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రంబాల చిట్టిబాబు, మునగాల మన్యం తెలిపారు. 2014లో బీహార్‌లో, 2015లో కాలికట్‌లో జరిగిన అంతర రాష్ట్రాల సపక్ తక్రా పోటీల్లో సతీష్ రజత పతాకాలు కైవసం చేసుకున్నాడని కోచ్ యాండ్ర గౌతమ్ చెప్పారు. సతీష్‌ను జిల్లా అసోసియేషన్ అభినందించింది.

### జాతీయస్థాయి క్యారమ్స్

# పోటీలకు రీజెన్సీ విద్యార్థులు

**యానాం :** తమిళనాడులోని మధురైలో జరిగే జాతీయస్థాయి క్యారమ్స్ పోటీలకు రీజెన్సీ జూనియర్ కళాశాల విద్యార్థులు పొన్నాడ సతీష్‌చంద్ర, నల్లా వీరవేణి ఎంపికయ్యారని క్యారమ్స్ క్లబ్ కార్యదర్శి వూడా మరియ ఫ్రాన్సిస్ మంగళవారం విలేకరులకు తెలిపారు. వీరిద్దరు క్యారమ్‌క్లబ్‌లో శిక్షణ పొందారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మార్తాండప్రసాద్,అధ్యాపక బృందం అభినందించారు.



నల్లా వీరవేణి



సతీష్ చంద్ర

# సూర్యదేవుడిని దర్శించుకున్న విజయసాయిరెడ్డి

**పెదపూడి (అనపర్తి) :** జి.మామిడాడ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ సూర్య నారాయణమూర్తి స్వామిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంపీ వి.విజయసాయిరెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు రేజేటి వెంకటనరసింహాచార్యులు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పార్టీ నాయకుడు చింతా దొరబాబు, మాజీ సర్పంచ్ చింతపండు అమ్మిరెడ్డి సోదరుడు ద్వారంపూడి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయసాయిరెడ్డికి ఘనస్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి ప్రతి కార్యకర్తా శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. గొల్లలమామిడాడ వైఎస్సార్ సీపీ నాయకులు జి.మురళీకృష్ణారెడ్డి, ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి, కర్రి రామసుబ్బారెడ్డి, ఎస్‌వీ కృష్ణారెడ్డి, సబ్బెళ్ల ఆదిరెడ్డి, ఎన్.విజయరెడ్డి, కేతా బ్రహ్మాజీ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి, అనపర్తి మండల కన్వీనర్ మల్లిడి ఆదినారాయణరెడ్డి, బిక్కవోలు మండల అధికార ప్రతినిధి మానుకొండ సాగర్‌రెడ్డి, బిక్కవోలు మండల యూత్ కన్వీనర్ గువ్వల సత్తిరెడ్డి పాల్గొన్నారు.



సూర్యదేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డి

# రేపటి నుంచి నరసన్న వార్షిక పవిత్రోత్సవాలు



పవిత్రోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన అధికారులు, అర్చకులు

**సఖినేటిపల్లి (రాజోలు) :** అంతర్వేది శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఈ నెల 31 నుంచి వచ్చే నెల 3 వరకూ వార్షిక పవిత్రోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీనారాయణ, ప్రధానార్చకుడు శ్రీనివాస్ కిరణ్ తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం స్వామివారి సన్నిధిలో వారు విడుదల చేశారు. మొదటి రోజున రాత్రి అంకురార్పణతో పవిత్రోత్సవాలకు శ్రీకారం చుడతామని కిరణ్ చెప్పారు. దేశ ప్రజలకు ఆయురారోగ్య, ఐశ్వర్యాలు, స్వామికి దివ్య తేజ ప్రకాశాలు కలగాలని ఆకాంక్షిస్తూ దేవస్థానం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. వేదపండితుడు చింతా వేంకటశాస్త్రి, స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు, దేవస్థానం ట్రస్టీలు వీరా మల్లిబాబు, యెనుముల శ్రీరామకృష్ణ, ఆలయ సిబ్బంది విజయసారథి, వెంకటేశ్వరరావు, కిరణ్, సత్తిబాబు పాల్గొన్నారు.



12వ డివిజన్ ఏఎంజీ స్కూల్ పోలింగ్ కేంద్ర వద్ద బారులుదీరిన ఓటర్లు



దుమ్ములపేటలో ఓటు వేసేందుకు స్ట్రెచర్‌తో వస్తున్న వ్యక్తి



రామారావుపేటలో ఓటు వేసిన మహిళ చేతి సిరా గుర్తు పరిశీలిస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా



17వ డివిజన్‌లో ఘర్షణలో గాయపడిన వ్యక్తిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఎస్పీ మురళీమోహన్



21వ డివిజన్‌లో ఓటు వినియోగించుకుంటున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థిని బుర్రా విజయకుమారి





# ఓటెత్తిన చైతన్యం

**కార్పొరేషన్ ఎన్నికల్లో పెరిగిన పోలింగ్‌శాతం**

**2005 ఎన్నికల్లో**
58.03 శాతం

**ప్రస్తుతం**
64.78 శాతం

నగరవాసులు ఓటెత్తారు. పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. యువకులు, వికలాంగులు, వృద్ధులు, మహిళలు ఇలా ప్రతి ఒక్కరూ ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు వేశారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల పోలింగ్ మంగళవారం ప్రశాంతగా జరిగింది. కొన్ని డివిజన్లలో అధికార పార్టీ నేతల ఆగడాలు మినహా పోలింగ్ సజావుగానే సాగింది. 2005లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికలతో పోలిస్తే ఈ సారి సుమారు ఏడు శాతం అదనంగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో రెండు లక్షల 29వేల 373 మంది ఓటర్లకు, లక్షా 48వేల 595 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా 64.78శాతం ఓట్లశాతం నమోదైంది. ప్రస్తుత ఎన్నికల్లో 241 మంది పోటీప డగా 2005 ఎన్నికల్లో 301 మంది పోటీపడ్డారు.

– కాకినాడ



ఆర్ఎంసీలో పోలింగ్ కేంద్రాలు నుంచి ఎన్నికలు సిబ్బంది తీసుకువచ్చిన సామగ్రి తీసుకుంటున్న దృశ్యం



తిలక్‌స్ట్రీట్‌లో బారులు తీరిన ఓటర్లు



ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి దంపతులు



ఓటు హక్కు వినియోగించుకున్న ముత్తా శశిధర్ దంపతులు



ఎమ్మెల్సీ బోస్ నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న పోలీసులు



దుమ్ములపేటలో చంటిబిడ్డతో ఓటు హక్కు వినియోగించుకున్న భార్యాభర్తలు



12వ డివిజన్ ఏఎంజీ స్కూల్ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు బారులు




11వ డివిజన్‌లో ఓటర్లు బారులు తీరి ఉండడంతో తన బిడ్డను ఆడిస్తున్న తల్లి



ఓ పోలింగ్ బూత్‌వద్ద పరిస్థితులను పరిశీలిస్తున్న ఎస్పీ విశాల్ గున్ని



ఓటు హక్కు వినియోగించుకున్న వైఎస్సార్ సీపీ 30వ డివిజన్ అభ్యర్థిని రాగిరెడ్డి చంద్రకళాదీప్తి. భర్త పూర్ణకుమార్



అమమ్మా, అమ్మ, నేను.



అన్నదాన సమాజంలో 34వ వార్డు పోలింగ్ కేంద్రంలో ఓటు వేసినట్టు చూపిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అభ్యర్థి పసుపులేటి వెంకటలక్ష్మి



మాకో రూలు... వాళ్లకో రూలా? అంటూ రామారావుపేటలో పోలీసులను ప్రశ్నిస్తున్న 39వ డివిజన్ వైఎస్సార్ సీపీ అభ్యర్థిని బాదం మంగారత్నం



దుమ్ములపేటలో ఓటు వేసేందుకు వికలాంగుడిని తీసుకువస్తున్న సహాయకుడు



కాకినాడ తిలక్‌స్ట్రీట్‌లో బారులు తీరిన ఓటర్లు



కాకినాడ 32వ వార్డులో పర్యటిస్తున్న ఏలూరు రేంజ్ డీఐజీ పీవీఎస్ రామకృష్ణ. చిత్రంలో రాజమండ్రి అర్బన్ ఎస్పీ రాజకుమారి



ఇదెక్కడి గోల రా... బాబు! (ఓటు వేసేందుకు వెళ్తున్న మహిళను ఓటు అభ్యర్థిస్తుండడంతో చెవులు మూసుకువెళ్తున్న దృశ్యం)



పగోడా స్కూల్ పోలింగ్‌బూత్ వద్ద బారులు తీరిన ఓటర్లు



రామారావుపేటలో దివ్యాంగురాలైన కుమార్తెను వీల్‌ఛైర్‌లో తీసుకువచ్చి ఓటు వేయించి తీసుకువెళ్తున్న తండ్రి